సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 27 మే, 2025 | సంపుటి : 04 / సంచిక : 115/ పేజీలు : 8 / వెల : రూ.5/-



డీఈఈసెట్ ఫలితాల... విడుదల తేదీ వచ్చేసింది




..2వ పేజీలో

# ఏపీ ప్రభుత్వ..
# సంచలన నిర్ణయం..!!

- వైఎస్సార్ జిల్లా పేరు మార్పు
- వైఎస్సార్ కడప జిల్లా పేరును కడప జిల్లాగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వం జీఓలో పేర్కొంది
- వైఎస్సార్ జిల్లాకు కడప పేరును కలపాలని గతంలోనే రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైఎస్సార్ కడప జిల్లా పేరును మార్చి కడప జిల్లాగా మార్చాలని నిర్ణయించింది. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైఎస్ రాజశేఖర్ రెడ్డి గౌరవార్థం జిల్లాకు పేరు పెట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుత ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకోవడం రాజకీయంగా చర్చనీయాంశం అయింది.

వైఎస్సార్ జిల్లా పేరును మారుస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. వైఎస్సార్ కడప జిల్లా పేరును కడప జిల్లాగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వం జీఓలో పేర్కొంది. వైఎస్సార్



## తెలుగు రాష్ట్రాలను తాకిన
# నైరుతి రుతుపవనాలు

**రాబోయే మూడు రోజుల్లో మిగిలిన ప్రాంతాలకు విస్తరించేందుకు అనుకూల పరిస్థితులు**

**హైదరాబాద్:** నైరుతి రుతు పవనాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లోకి ప్రవేశించినట్లు భారత వాతావరణ శాఖ వెల్లడించింది. రాబోయే మూడు రోజుల్లో మిగిలిన ప్రాంతాలకు విస్తరించేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నట్లు ఐఎండీ తెలిపింది. ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో తెలంగాణలో సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని, ఇతర జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది.

2

## మూడో రోజు ఢిల్లీ పర్యటనలో
# సీఎం రేవంత్..

**నేడు మరోసారి కేసీ వేణుగోపాల్‌తో భేటీ**
**పీసీసీ కార్యవర్గ కూర్పుపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది**

## మోదీతో పెట్టుకుంటే ఎలా ఉంటుందో...
# పాక్‌కు చూపించాం..!!

## హద్దు దాటితే మట్టిలో కలవాల్సిందే..

గుజరాత్ పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్తాన్‌కు మరోసారి గట్టి వార్నింగ్ ఇచ్చారు. దాహెూద్ సభలో పాక్‌ను చీల్చిచెండాడారు. పహల్గామ్ దాడికి ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు.

- గుజరాత్ పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్తాన్‌కు మరోసారి గట్టి వార్నింగ్
- దాహెూద్ సభలో పాక్‌ను చీల్చిచెండాడారు..పహల్గామ్ దాడికి ప్రతీకారం తీర్చుకున్నాం
- పహల్గామ్ దాడి దృశ్యాలు గుర్తుకు వస్తే ఇప్పటికి కూడా తన రక్తం మరిగిపోతోంది
- భారత మహిళల సింధూరాన్ని తుడిచేసిన ఉగ్రవాదులను మట్టిలో కలిపేశాం..
- పహల్గామ్ దాడికి భారత ప్రజలు కోరుకున్న రీతిలో ప్రతీకారం తీర్చుకున్నాం
- పాక్‌లో 9 ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశాం..సైన్యానికి స్వేచ్ఛా హస్తం ఇచ్చాం
- దశాబ్దాలుగా ప్రపంచం చూడనిది తాము సాధించి చూపించాం...
- తన రాజకీయ ప్రయాణంలో మే 26ని ఒక ముఖ్యమైన రోజ...
- దాహెూద్‌లో రైలు ఇంజిన్ల తయారీ కర్మాగారాన్నిదేశానికి అంకితం చేశారు ప్రధాని
- భారతీయ రైల్వేల లోడింగ్ కెపాసిటీ పెంచబోతున్నాయి ఈ రైలు ఇంజిన్లు
- ఇక్కడ 9000 హార్స్‌పవర్ సామర్థ్యమున్న ఎలక్ట్రిక్ రైలు ఇంజిన్ల ఉత్పత్తి చేస్తారు
- భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

2లో



గుజరాత్ పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్తాన్‌కు మరోసారి గట్టి వార్నింగ్ ఇచ్చారు. దాహెూద్ సభలో పాక్‌ను చీల్చిచెండాడారు. పహల్గామ్ దాడికి ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు. పిల్లల ముందు తండ్రిని దారుణంగా చంపి ఉగ్రవాదులు 140 కోట్ల మంది భారతీయులకు సవాల్ విసిరారని అన్నారు. మోదీతో పెట్టుకుంటే ఎలా ఉంటుందో పాకిస్తాన్‌కు చూపించామన్నారు. పహల్గామ్ దాడి దృశ్యాలు గుర్తుకు వస్తే ఇప్పటికి కూడా తన రక్తం మరిగిపోతోందని మోదీ పేర్కొన్నారు.. భారత మహిళల సింధూరాన్ని తుడిచేసిన ఉగ్రవాదులను మట్టిలో కలిపేసినట్టు ప్రకటించారు. పహల్గామ్ దాడికి భారత ప్రజలు కోరుకున్న రీతిలో ప్రతీకారం తీర్చుకున్నామని అన్నారు. పాక్‌లో 9 ఉగ్రవాద

## వన్ నేషన్-వన్ ఎలక్షన్...
# ఆచరణ సాధ్యమే..!!

## 'వన్ నేషన్-వన్ ఎలక్షన్' దేశానికి అవసరమైన మార్పు

- భారత్‌కున్న సామర్థ్యం రీత్యా ఇది ఆచరణ సాధ్యమే
- మనసు ఉంటే మార్గం ఉంటుంది
- ముందు ప్రారంభిస్తే.. మార్గంలో వచ్చే అడ్డంకులు అధిగమించొచ్చు
- సమస్యలు లేవని చెప్పను.. కానీ వాటిని అధిగమించగలం
- ఈవీఎంలపై ఆరోపణలు అర్థ రహితం
- 2019లో అవే ఈవీఎంలతో వైకాపా గెలిచింది
- తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా కూటమి గెలవబోతోంది
- మోదీ దేశాన్ని ముందుకు తీసుకెళ్లే నాయకుడు..
- మోదీ నాయకత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది

2లో

**చెన్నై:** 'వన్ నేషన్-వన్ ఎలక్షన్' దేశానికి అవసరమైన మార్పు అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. భారత్‌కున్న సామర్థ్యం రీత్యా ఇది ఆచరణ సాధ్యమేనని చెప్పారు. చెన్నైలో 'వన్ నేషన్-వన్ ఎలక్షన్'పై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. "మనసు ఉంటే మార్గం ఉంటుంది.





## రైతుల ఆదాయం పెంచి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ
# బలోపేతమే లక్ష్యం

**కుప్పంలో పారిశ్రామిక యూనిట్లను స్థాపించడానికి కంపెనీలకు భూమి కేటాయింపు**

**స్వర్ణాంధ్ర దార్శనికతకు అనుగుణంగా, జీరో పేదరికాన్ని సాధించడానికి పెట్టుబడి ప్రణాళికలపై చర్చించాం**
**మదర్ డెయిరీ పండ్ల గుజ్జు ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తుంది**
**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు**

**కుప్పం :** కుప్పంలో పారిశ్రామిక యూనిట్లను స్థాపించడానికి కంపెనీలకు భూమి కేటాయించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. కుప్పంలో శ్రీజ మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్, మదర్ డెయిరీ ప్రతినిధులు సీఎంతో భేటీ అయ్యారు. స్వర్ణాంధ్ర దార్శనికతకు అనుగుణంగా, జీరో పేదరికాన్ని సాధించడానికి పెట్టుబడి ప్రణాళికలపై చర్చించామని చంద్రబాబు వెల్లడించారు. శ్రీజ మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ పశుగ్రాస ప్రాసెసింగ్ యూనిట్‌ను.. మదర్ డెయిరీ పండ్ల గుజ్జు ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. రైతుల ఆదాయం పెంచి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే లక్ష్యమని సీఎం వెల్లడించారు.

సూర్య



## మోదీతో పెట్టుకుంటే ఎలా ఉంటుందో

# పాక్‌కు చూపించాం..!!

**(మొదటిపేజీ తరువాయి)** శిబిరాలను ధ్వంసం చేశామన్నారు. భారతదేశ మహిళలకు హాని కలిగించేవారు లేదా ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసేవారు మట్టిలో కలవాల్సిందేనని వార్నింగ్ ఇచ్చారు. పహల్గామ్ ఘటన దేశాన్ని కదిలించింది.. కఠినమైన చర్య తీసుకోవాలని అంతా డిమాండ్ చేశారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఏప్రిల్ 22న, దాడి చేసిన వారిని ఆపరేషన్ సిందూర్ తో మట్టిలో కలిపేశామన్నారు. సైన్యానికి స్వేచ్ఛా హస్తం ఇచ్చామని.. దశాబ్దాలుగా ప్రపంచం చూడనిది తాము సాధించి చూపించామన్నారు. మహిళల సిందూరాన్ని తొలగించే ధైర్యం చేయండి.. ఇక మీ పరిస్థితి ఎలా ఉంటుందో చూపిస్తాం అంటూ.. ప్రధాని మోదీ పాకిస్తాన్, ఉగ్రవాదులను హెచ్చరించారు. 11 ఏళ్ల క్రితం ఇదే రోజు ప్రధాని పగ్గాలు చేపట్టానని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తన రాజకీయ ప్రయాణంలో మే 26ని ఒక ముఖ్యమైన రోజని పేర్కొన్నారు. 2014లో ఇదే తేదీన తాను తొలిసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశానని



ఆయన గుర్తు చేసుకున్నారు. "ఈ రోజు మే 26. 2014లో ఇదే తేదీన, నేను మొదటిసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాను.. మొదట, గుజరాత్ ప్రజలు నన్ను ఆశీర్వదించారు, తరువాత కోట్లాది మంది భారతీయులు నన్ను ఆశీర్వదించారు." అంటూ మోదీ పేర్కొన్నారు. వడోదర తర్వాత దాహోద్‌కు వెళ్లిన ప్రధాని, భారతీయ రైల్వేలకు కొత్త గిఫ్ట్ ఇచ్చారు. దాహోద్‌లో రైలు ఇంజిన్ల తయారీ కర్మాగారాన్నిదేశానికి అంకితం చేశారు ప్రధాని మోదీ. ఈ ప్లాంట్‌లో తయారైన తొలి ఎలక్ట్రిక్ రైల్ ఇంజిన్‌కు ప్రధాని పచ్చజెండా ఊపారు. - భారతీయ రైల్వేల లోడింగ్ కెపాసిటీ పెంచబోతున్నాయి ఈ రైలు ఇంజిన్లు. ఇక్కడ 9000 హార్స్‌పవర్ సామర్థ్యమున్న ఎలక్ట్రిక్ రైలు ఇంజిన్ల ఉత్పత్తి చేస్తారు. వేలాది కోట్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

## వన్ నేషన్-వన్ ఎలక్షన్

# ఆచరణ సాధ్యమే..!!

**(మొదటిపేజీ తరువాయి)** ముందు ప్రారంభిస్తే.. మార్గంలో వచ్చే అడ్డంకులు అధిగమించొచ్చు. సమస్యలు లేవని చెప్పను.. కానీ వాటిని అధిగమించగలం. ఈవీంఎలపై ఆరోపణలు అర్థ రహితం. 2019లో అవే ఈవీఎంలతో వైకాపా గెలిచింది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా కూటమి గెలవబోతోంది. మోదీ దేశాన్ని ముందుకు తీసుకెళ్లే నాయకుడు. ఆయన నాయకత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది" అని పవన్ కల్యాణ్ తెలిపారు.

## ఏపీ ప్రభుత్వ సంచలన నిర్ణయం..

**(మొదటిపేజీ తరువాయి)** జిల్లాకు కడప పేరును కలపాలని గతంలోనే రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. కాగా 2010లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కడప జిల్లాకు వైఎస్సార్ కడప జిల్లాగా పేరు పెట్టిన విషయం తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు మీద ఆయన సొంత జిల్లాకు పేరు పెట్టారు. కానీ, ఇప్పుడు ఆ పేరును తొలగిస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## మూడో రోజు ఢిల్లీ పర్యటనలో

# సీఎం రేవంత్..

**నేడు మరోసారి కేసీ వేణుగోపాల్‌తో భేటీ**

**పీసీసీ కార్యవర్గ కూర్పుపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది**

**ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో సామాజిక న్యాయసదస్సు నిర్వహించబోతున్నారు**

**ఢిల్లీ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఢిల్లీ పర్యటన మూడో రోజు కొనసాగుతోంది. ఆదివారం సాయంత్రం కాంగ్రెస్ సంస్థాగత



వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ని వీరు కలిశారు. సుమారు గంట పాటు చర్చలు జరిపారు. పీసీసీ కార్యవర్గం కూర్పుపై చర్చించినట్లు సమాచారం. ఇవాళ మరోసారి కేసీ వేణుగోపాల్‌తో ఇరువురు నేతలు భేటీ కానున్నారు. అనంతరం రాహుల్ గాంధీని కలవనున్నారు. పీసీసీ కార్యవర్గ కూర్పుపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తెలంగాణ శాసనసభలో ఆమోదించిన బిల్లును కేంద్రానికి పంపిన నేపథ్యంలో రాష్ట్రానికి చెందిన బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు సోమవారం ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో సామాజిక న్యాయసదస్సు నిర్వహించబోతున్నారు. ఇందులో ముఖ్యమంత్రి పాల్గొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.


## విద్యుత్ కార్మికులకు

# రూ.కోటి ప్రమాద బీమా..

**దేశ చరిత్రలోనే తొలిసారన్న డిప్యూటీ సీఎం భట్టి!**

**విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన కార్మికుడికి కోటి రూపాయల బీమా అందిచే పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఈ మేరకు సోమవారం ఉదయం ప్రజాభవన్‌లో బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందజేసి పథకాన్ని ప్రారంభిచారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. దీంతో పాటు మృతుడు భార్యకు విద్యుత్ శాఖలో కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పిస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేశారు.**

తెలంగాణలోని విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కార్మికులు కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త బీమా





పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ పథకం కింద, విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ కార్మికుల కుటుంబాలకు రూ. 1 కోటి బీమా మొత్తం అందించబడుతుంది. ఈ క్రమంలోనే ఎన్‌పీడీసీఎల్‌లో విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన జోగు నరేశ్ కుటుంబానికి ఈ పథకం కింద రూ. 1 కోటి చెక్కు అందజేయడంతో పాటు, ఆయన భార్యకు కారుణ్య నియామకం ఉత్తర్వులు జారీ చేశారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన కార్మికుడికి కోటి రూపాయల బీమా చెక్కు అందించడం దేశంలో ఇదే తొలిసారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే ఇందిరమ్మ రాజ్యంలోనే ఇలాంటి గొప్ప నిర్ణయాలు సాధ్యమవుతాయన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఇలాంటి బీమాను అందుబాటులోకి తీసుకురాలేదని తెలిపారు. ప్రమాదానికి గురైన కార్మికులకు, వారి కుటుంబాలకు అండగా ఉండేలా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాలు నిజమైన సంక్షేమ పాలనకు నిదర్శనం అని ఆయన అన్నారు. ఈ పథకాన్ని తొలుత సింగరేణిలో ప్రవేశపెట్టి, తర్వాత విద్యుత్ సంస్థలకూ విస్తరించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కార్మికులకు రూ.కోటి బీమా ఎంతో భరోసానిస్తుందని ఆయన అన్నారు. ఇది కేవలం ఒక్క కుటుంబానికే కాదని.. మొత్తం విద్యుత్ శాఖ కార్మికుల ఉత్తేజమని డిప్యూటీ సీఎం భట్టి చెప్పుకొచ్చారు.

## డీఈఈసెట్ ఫలితాల...

# విడుదల తేదీ వచ్చేసింది..

**రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వృత్తి విద్యా కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి రెండేళ్ల డీఈడీ కోర్సుల్లో ప్రవేశాలకు మే 25 డీఈఈసెట్ 2025 రాత పరీక్ష ఆన్‌లైన్ విధానంలో నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్ష ఫలితాల విడుదల తేదీని ఉన్నత విద్యామండలి తాజాగా విడుదల చేసింది. తాజా ప్రకటన మేరకు..**

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వృత్తి విద్యా కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి రెండేళ్ల డీఈడీ కోర్సుల్లో ప్రవేశాలకు మే 25 డీఈఈసెట్ 2025 రాత పరీక్ష ఆన్‌లైన్ విధానంలో నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్ష ఫలితాల విడుదల తేదీని ఉన్నత విద్యామండలి తాజాగా విడుదల చేసింది. తాజా ప్రకటన మేరకు జూన్ 5న ఈ పరీక్ష ఫలితాలు విడుదల కానున్నాయి. డీఈఈసెట్ ప్రవేశ పరీక్షలో వచ్చిన ర్యాంకు ఆధారంగా డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఎల్‌ఈడీ), డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ (డీపీఎస్‌ఈ) కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన డీఈఈసెట్‌కు మొత్తం 77.54 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్లు టీజీడీఈఈసెట్ కన్వీనర్ జి రమేశ్ ఓ ప్రకటనలో తెలిపారు. రెండు షిఫ్టుల్లో జరిగిన ఈ పరీక్షకు తెలుగు మీడియంకి 77.77 శాతం మంది.. ఇంగ్లిష్, ఉర్దూ మీడియంలకు 77.39 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు ఆయన వెల్లడించారు. కాగా ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా




డీఈఈసెట్‌కు దాదాపు 43,616 మంది దరఖాస్తు చేసిన సంగతి తెలిసిందే.

**జూన్ 15 నుంచి తెలంగాణ ఈసెట్ 2025 కౌన్సెలింగ్.. త్వరలో షెడ్యూల్ విడుదల...** తెలంగాణ ఈసెట్ రాత పరీక్షలో మొత్తం96.22 శాతం మంది అభ్యర్థులు అర్హత సాధించినట్లు రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి తెలిపారు. మొత్తం 11 బ్రాంచీలకు సంబంధించి 18,928 మంది పరీక్ష రాయగా, అందులో 17,768 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 7,093 మంది అమ్మాయిలు, 11,835 మంది అబ్బాయిలు ఉత్తీర్ణత సాధించారు. అమ్మాయిల ఉత్తీర్ణత శాతం 95.81గా నమోదుకాగా, అబ్బాయిల ఉత్తీర్ణత శాతం 92.71గా వచ్చింది. అయితే ఈసెట్ పరీక్షకు ఏపీ విద్యార్థులు కూడా పోటీపడ్డారు. వారిలో అధికమంది ఉత్తమ ర్యాంకులు సాధించారు కూడా. అయితే వారికి ఈసారి రాష్ట్రంలో ప్రవేశాలు పొందేందుకు అవకాశం లేదని ఉన్నత విద్యామండలి ఛైర్మన్ స్పష్టం వి.బాలకిష్టారెడ్డి చేశారు. ఇక జూన్ 15 నుంచి ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రారంభంకానుంది. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను త్వరలో వెల్లడిస్తామని ఆయన తెలిపారు.

## రాహుల్ గాంధీ ఎవరి కోసం

# మాట్లాడుతున్నారు

**కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు**

**భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నేత, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. రాహుల్ గాంధీ దేశ సైనిక బలగాలను బలహీనపరచే ప్రయత్నాలు చేస్తున్నారని, భారత స్వదేశీ రక్షణ వ్యవస్థలను నిందించే విధంగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని ఆరోపించారు.**



బీజేపీ నేత, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి... కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీపై ట్విట్టర్ వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. రాహుల్ గాంధీ గత కొన్ని సంవత్సరాలుగా భారత దేశాన్ని బలహీనపర్చే విధంగా పలు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఒక సుదీర్ఘ ప్రణాళికలో భాగంగా ఇది జరుగుతోందని.. దేశ భద్రత, సమగ్రత, అభివృద్ధిని దెబ్బతీసేలా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

**స్వదేశీ రక్షణ రంగంపై చిన్నచూపు:** రాహుల్ గాంధీ విదేశీ సాంకేతికతలను, ముఖ్యంగా ఇతర దేశాల డ్రోన్లను ప్రశంసిస్తూ.. భారత స్వదేశీ రక్షణ రంగంలో సాధించిన ప్రగతిని ఎద్దేవా చేశారేని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

**రఫేల్ ఒప్పందంపై ఆరోపణలు:** భారత వాయుసేనను ఆధునీకరించేందుకు తీసుకువచ్చిన రఫేల్ జెట్ కొనుగోలును రాహుల్ గాంధీ కుంభకోణంగా పేర్కొన్నారని కిషన్ రెడ్డి విమర్శించారు. ప్రభుత్వ రక్షణ ప్రణాళికలను దెబ్బతీయడమే లక్ష్యంగా ఆయన వ్యాఖ్యలున్నాయన్నారు.

**అగ్నివీర్ పథకానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు...** అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ స్కీమ్‌ను రాహుల్ గాంధీ విమర్శించడం ద్వారా, భారత సైనికులను అవమానించారని.. రక్షణ రంగంలో జరిగిన విప్లవాత్మక మార్పులను తిరస్కరించారని కిషన్ రెడ్డి ఆరోపించారు.


**'మేక్ ఇన్ ఇండియా' పథకంపై విమర్శలు:** స్వదేశీ ఉత్పత్తి, ప్రత్యేకంగా రక్షణ రంగంలో స్వావలంబనను పెంపొందించే ప్రయత్నాలను, మేకిన్ ఇండియా ప్రయత్నాలను రాహుల్ గాంధీ కించపరిచారని కిషన్ రెడ్డి తన ట్వీట్‌లో వివరించారు. రాహుల్ ఎవరి కోసం మాట్లాడుతున్నారో ఒకసారి ప్రజలు అర్థం చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని.. కిషన్ రెడ్డి హైలెట్ చేశారు.

# ఈపీఎఫ్ వడ్డీ ఆలస్యం..

**ఆ బెనిఫిట్స్ కోల్పోతున్నారా?**

**మీ సంపాదనపై దీని ప్రభావం ఎంత?**

కోట్లాది మంది ఉద్యోగులకు ఆర్థిక భద్రత కల్పించే ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్) విషయంలో నెలకొన్న ఒక సమస్య ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఏటా క్రమం




తప్పకుండా రావాల్సిన వడ్డీ జమలో జరుగుతున్న జాప్యం, చందాదారుల్లో ఆందోళనను రేకెత్తిస్తోంది. తమ కష్టార్జితంపై రావాల్సిన వడ్డీ ఆలస్యం కావడం వల్ల, అది తమ ఆర్థిక ప్రణాళికలపై ప్రభావం చూపుతుందేమోనని చాలామంది ఉద్యోగులు కలవరపడుతున్నారు. అయితే, ఈ విషయంలో ఆందోళన అవసరం లేదని, వడ్డీ జమ ఆలస్యమైనా చందాదారులకు ఎలాంటి నష్టం వాటిల్లదని నిపుణులు భరోసా ఇస్తున్నారు. ఈ జాప్యానికి గల కారణాలు ఏమిటి? అసలు ఈ ఆలస్యం వల్ల నిజంగా నష్టం ఉందా? అనేది ఇప్పుడు చూద్దాం.

ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్) వడ్డీ జమలో జరుగుతున్న జాప్యం అనేక మంది చందాదారులలో ఆందోళన రేకెత్తిస్తోంది. ఏటా సకాలంలో జమ కావాల్సిన వడ్డీ ఆలస్యం కావడం వల్ల తమ సంపాదనపై ప్రతికూల ప్రభావం పడుతుందేమోనని ఉద్యోగులు కలవరపడుతున్నారు. అయితే, ఈ విషయంలో ఆందోళన అవసరం లేదని, వడ్డీ ఆలస్యమైనా చందాదారులకు ఎలాంటి నష్టం ఉండదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

**ఎందుకు ఆలస్యం?...** ఈపీఎఫ్ వడ్డీ జమలో ఆలస్యం అనేది పరిపాలనాపరమైన ప్రక్రియల కారణంగా జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఈపీఎఫ్ వడ్డీ రేటును ఆమోదించి, అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాతే ఈపీఎఫ్ఓ (ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్) ఆ వడ్డీని చందాదారుల ఖాతాల్లో జమ చేస్తుంది. ఈ ప్రక్రియకు కొంత సమయం పట్టడం సహజం.

**వడ్డీకి వడ్డీ పోతుందా?..** సాధారణంగా, బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు లేదా ఇతర పెట్టుబడుల విషయంలో వడ్డీ సకాలంలో జమ అయితే, ఆ మొత్తం అసలుకు యాడ్ అయి చక్రవడ్డీని సంపాదించడం ప్రారంభిస్తుంది. ఈపీఎఫ్ విషయంలో కూడా వడ్డీ ఆలస్యం కావడం వల్ల చక్రవడ్డీని కోల్పోతామేమోనని చాలా మంది చందాదారులు ఆందోళన చెందుతున్నారు. ఉదాహరణకు, ఒక ఉద్యోగికి రూ.1 లక్ష ఈపీఎఫ్ బ్యాలెన్స్ ఉండి, 8.15% వడ్డీ లభిస్తే, ఆ వడ్డీ జమ కావడానికి ఆలస్యమైతే, ఆ ఆలస్య కాలానికి వడ్డీపై వడ్డీ రాదు కదా అని సందేహిస్తుంటారు.

**ఈపీఎఫ్ఓ హామీ.. నష్టం ఉండదు!...** అయితే, ఈపీఎఫ్ఓ ఈ విషయంలో గతంలోనూ స్పష్టత ఇచ్చింది. ఈపీఎఫ్ ఖాతాల్లో వడ్డీ జమలో ఏదైనా ఆలస్యం జరిగినా, అది చందాదారులకు ఎలాంటి వడ్డీ నష్టాన్ని కలిగించదని తెలిపింది. వడ్డీని లెక్కించేటప్పుడు, ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి నిర్దేశించిన వడ్డీ రేటు ప్రకారమే పూర్తి వడ్డీని లెక్కిస్తారు. అది ఖాతాలో ఎప్పుడు జమ అయినా, ఆ ఆర్థిక సంవత్సరానికి రావాల్సిన మొత్తం వడ్డీని లెక్కించి అందిస్తారు. కాబట్టి, ఈ జాప్యం వల్ల వడ్డీపై చక్రవడ్డీ కోల్పోవడం వంటి నష్టాలు ఉండవని అధికారులు భరోసా ఇస్తున్నారు. గత సంవత్సరాల్లో కూడా ఇలాంటి ఆలస్యాలు జరిగినప్పుడు, ఈపీఎఫ్ఓ ఇదే విషయాన్ని పునరుద్ఘాటించింది.

**చందాదారులు చేయాల్సింది ఏంటి?..** వడ్డీ జమ విషయంలో ఉద్యోగులు ఓపికగా ఉండాలని, తమ ఖాతాల్లో వడ్డీ జమ అయ్యే వరకు వేచి చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈపీఎఫ్ఓ అకౌంట్ బ్యాలెన్స్‌ను ఆన్‌లైన్‌లో, ఉమంగ్ యాప్ ద్వారా లేదా మిస్డ్ కాల్ సౌకర్యం ద్వారా ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవచ్చు. అధికారికంగా వడ్డీ జమ అయ్యాక, మీ ఈపీఎఫ్ పాస్‌బుక్‌లో అది ప్రతిబింబిస్తుంది. కాబట్టి, ఆందోళన చెందకుండా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వడ్డీ జమ అవుతుందని నమ్మకంతో ఉండవచ్చు.

## అక్రమ మైనింగ్ వ్యవహారం.. కాకాణి గోవర్ధన్‌కు 14 రోజుల రిమాండ్

**వెంకటగిరి:** అక్రమ మైనింగ్ వ్యవహారంలో అరెస్టయిన వైకాపా నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి నెల్లూరు జిల్లా వెంకటగిరి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. కాకాణిని ఆదివారం బెంగళూరులో పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. భారీ పోలీసు బందోబస్తు మధ్య జిల్లా పోలీసు ట్రైనింగ్ కాలేజీ నుంచి సోమవారం ఆయనను కోర్టుకు తరలించారు. తొమ్మిది పోలీసు వాహనాల్లో, ప్రత్యేక పోలీసు బలగాలు మధ్య వెంకటగిరికి తీసుకొచ్చారు. న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా.. న్యాయస్థానం రిమాండ్ విధించింది. దీంతో ఆయన్ని నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించనున్నారు. క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా, నిబంధనలకు విరుద్ధంగా పేలుడు పదార్థాల వినియోగం, అభ్యంతరం వ్యక్తం చేసిన గిరిజనులపై బెదిరింపులకు తెగబడటం తదితర అభియోగాలపై శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పొదలకూరు పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసులో కాకాణి నాలుగో నిందితుడి (ఏ4)గా ఉన్నారు.

### కడప గడప మహానాడును....

## చారిత్రాత్మకంగా జరుపుకుందాం

**:మాజీ జడ్పీటీసీ చంద్రశేఖర్**

**సి బెళగల్ మే 26 సూర్య న్యూస్** రాష్ట్రవ్యాప్తంగా టిడిపి కార్యకర్తలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మహానాడు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత కడప గడపలో



ఈనెల 27, 28, 29 – 2025 తేదీలలో మహానాడు గతంలో ఎన్నడు జరగని విధంగా కనివిని ఎరుగని రీతిలో నిర్వహించ బడుతుందని27వ తేదీ పార్టీ ప్రతినిధుల సభ పార్టీ విధివిధానాలు సిద్ధాంతాలు కార్యచరణ పై కేడర్ కు దిశా నిర్దేశం చేయనున్నారని 28వ తేదీ ప్రతినిధుల సభతో పాటు కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన ముసాయిదా తీర్మానంపై చర్చించనున్నారు. 29వ తేదీ 10 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు.ఈ మహానాడు కార్యక్రమానికి ఉమ్మడి కర్నూలు,నంద్యాల జిల్లాలోని ప్రతి నియోజకవర్గము నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, అభిమానులు అదేవిధంగా విష్ణుసేన అభిమానులు కడప మహానాడు ను చారిత్రాత్మకంగా జరుపుకుందామని అన్నారు.

### వర్షాకాలంలో ప్రజలు...

## అప్రమత్తంగా ఉండండి

**- తహసిల్దార్ నిజాముద్దీన్**

**హొళగుంద మే 26 సూర్య న్యూస్:** వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తహసిల్దారు నిజాముద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన




మాట్లాడుతూ ప్రస్తుతం యదేచ్ఛగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ప్రాణాలను కాపాడుకోవాలని ఆయన అన్నారు. పని ఉంటే తప్ప బయటకు రాకూడదని ఇంట్లోనే భద్రంగా ఉండాలని సూచించారు. అలాగే వర్షం వచ్చేటప్పుడు చెట్ల నీడన గాని, లేదా విద్యుత్ స్తంభాల వద్ద గాని ఉండరాదని అన్నారు. మరీ ముఖ్యంగా గుడిసెలు, మట్టి మిద్దెలు ఉన్నవారు ఎప్పటికప్పుడు గోడలను మట్టిమిద్దెలను పరిశీలిస్తూ ఉండాలన్నారు. ఎక్కువగా వర్షం వచ్చేటప్పుడు మట్టి మీద పై నీరు నిల్వ కుండ తగు జాగ్రత్తలు పాటించి మిద్దెలు, గుడిసెలు కూలకుండ భద్రపరుచుకోవాలని సూచించారు. ఉరుములు మెరుపుల వేళ చిన్న పిల్లలను గాని ముసలివారిని గాని బయటకు పంపకుండా ఇంట్లోనే ఉండి వర్షాకాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పాటించాలన్నారు.

### ఇల్లు శుభ్రం చేసుకుని ఆరుబయట...

## శుభ్రం చేయాలి అంటారు పెద్దలు

**ఇక్కడ ఇల్లే శుభ్రం లేనప్పుడు బయట ఏమి శుభ్రం చేస్తారు అధికారులు**



**ఎన్టీఆర్ బ్యూరో మే 26 సూర్య న్యూస్ :** జిల్లా లోని కంచికచర్ల మండల పరిషత్ కార్యాలయం ముందు మురికిగుంట నిలయం గా ఉన్నది.అధికారులు, ప్రజా ప్రతినిధులు వారి కార్యాలయాన్ని శుభ్రంగా ఉంచుకోలేరు ఇంకా మండలాన్ని ఏమి శు భ్రంగాఉంచుతారు.కంచికచర్ల మండలాన్ని ఏమి అభివృద్ధి చేస్తారు అంటున్న మండల ప్రజలు.అధికారులు,మండల ప్రజా ప్రతినిధులు కార్యాలయానికి వచ్చామా చల్లటి ఏసీ ఆఫీస్ గదుల్లో కూర్చొన్నామా అనే విధంగా ఉంది ఇక్కడ అధికారులు, ప్రజాప్రతినిధుల పనితీరు. మండల పరిషత్ లో కార్యాలయాలు ఏలాగు ఉంటే మాకు ఎందుకు మేము చల్లగా ఉన్నాము అన్నట్లు ఉంది ఇక్కడ కార్యాలయం లోని,అధికారులు ,ప్రజా ప్రతినిధుల తీరు ఈ విధంగా ఉంది.

### తెదేపా శాశ్వత సభ్యత్వ నమోదు చేసుకున్న

## రైస్ మిల్ మురళికి సన్మానం




**హొళగుంద మే 26 సూర్య న్యూస్:** మండలంలోని రైస్ మిల్ మురళి తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని చేసుకున్నందుకు జిల్లా తెదేపాధ్యాయులు తిక్కా రెడ్డి ఆయనకు అభినందనలు తెలిపుతూ ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డి ఆయనకు సభ్యత్వ నమోదు కిట్ అందించారు.మహానాడు కార్యక్రమంలో నందు ప్రత్యేక ఎంట్రీ పాసుల కూడా ఆయనకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం కార్యకర్తలు ఎల్లప్పుడూ ముందుండి సైనికుల పనిచేస్తున్నారని ఇలాంటి కార్యకర్తలే తమ పార్టీకి బలం బలగం అంటూ ప్రశంసించారు. అలాగే కడప నందు జరగబోతున్న మహానాడు కార్యక్రమానికి జిల్లా నుండి కార్యకర్తలు నాయకులు మరియు టిడిపి అనుబంధ సంస్థల వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు రాజా పంపన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పనులు...

## సద్వినియోగం చేసుకోండి

**సర్పంచ్ దేగల లలితమ్మ, దేగల కృష్ణమూర్తి**

**శింగనమల మే 26 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని గుమ్మేపల్లి గ్రామంలో ఉపాధి



హామీ ఫారం ఫండ్ ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన ఉపాధి హామీ పనులను అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతిని దేగల కృష్ణమూర్తి, సర్పంచ్ దేగల లలితమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో అధికారులు అత్యధికంగా కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పిస్తున్నారని తెలియజేశారు.గుమ్మేపల్లి గ్రామ పంచాయితీలో జాతీయ ఉపాధి హామీ పథకం పనులను ఉపాధి హామీ కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# మాకు న్యాయం చేయండి..మహాప్రభో..!

**పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పట్టించుకోని ఎస్సై..!...బాధితురాలు నేరుగా ఎస్సై పై జిల్లా ఎస్పీ ఆఫీసులో ఫిర్యాదు**

**పెద్దకడబూర్ మే 26 సూర్య న్యూస్ :** మాకు న్యాయం చేయాలంటూ స్టేషన్ గడపకు వెళ్లిన కూడా సమస్య పరిష్కరిస్తామంటూ పెదకడబూర్ ఎస్సై కాలయాపన చేస్తున్నారని ముచ్చిగిరి గ్రామంనికి చెందిన సావిత్రమ్మ, ఆవేదన వ్యక్తం చేశారు.వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని ముచ్చిగిరి గ్రామంలో గత నెలలో మా గ్రామంలో సుమారుగా ఐదు ఇళ్లలో దొంగతనాలు జరిగాయి.దొంగతనాలు జరిగిన కుటుంబంలు వారందరూ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేసిన వెంటనే దొంగలించిన వారిపై కేసు నమోదు చేసి వారిద్ద నుంచి రిక్వెరీ చేసి బాధితులకు నగదును అప్పజెప్పారు. అయితే అందులో మొట్టమొదటిగా మా కుటుంబంలో రెండున్నర తలాలు బంగారు,ఆరు షేర్లు వెండి దాదాపుగా 4లక్షల విలువ గల సొమ్మును కొందరు వ్యక్తులు మేము ఇంట్లో లేని సమయంలో నగలను దొంగలు దొంగలించారు.ఈ విషయం పై సావిత్రమ్మ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కూడా ఎస్ఐ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం బోయ సావిత్రమ్మ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ నాకు నలుగురు కుమార్తెలు ఉన్నారు మా ఆయన వికలాంగుడు వలసలకు వెళ్లి సంపాదించిన నగల






రూపంలో ఇంట్లో బీరువాలో పెట్టడం జరిగింది.మా కూతుర్ల సంబంధాలు రావడంతో బీరువాలో ఉన్న నగదును కనిపించకపోవడం పెద్దకడబూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. పలుమార్లు స్టేషన్ కి వెళ్ళినా కూడా సమస్యను పరిష్కరించుకోకుండగా కాలయాపన చేస్తున్నారని ఆ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది.సామాన్యులకు ఇబ్బందులు కలిగితే మొట్టమొదటిగా గుర్తొచ్చేది పోలీస్ స్టేషన్ మాత్రమే అలాంటి స్టేషన్ లో ఆ మహిళకు న్యాయం జరగకపోవడంతో అసంతృప్తి వ్యక్తంచేసింది.పెద్దకడబూరు పోలీస్ స్టేషన్ లో న్యాయం జరకపోవడంతో జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగిందని వారన్నారు మాకు న్యాయం జరగకపోతే ఆత్మహత్య శరణ్యం అని ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది..ఆ మహిళ బాధిత్రాలకు న్యాయం జరుగుతుందో లేదో వేచి చూడాల్సిందే మరి...!

### క్రైస్తవ సోదరులకు...

## అండగా ఉంటాం : దీపిక వేణు రెడ్డి

**హిందూపురం మే 26 సూర్య న్యూస్:** స్థానిక పట్టణంలోని క్రిస్టియన్ సోదరులకు అండ గా ఉంటామని హిందూపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దీపికా వేణురెడ్డి





పేర్కొన్నారు. సోమవారం పురం పార్టీ కార్యాలయంలో ఇటీవల రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ సెక్రటరీగా నియమితులైన డాక్టర్ ఏ.నాగేంద్ర కుమార్ హిందూపురం నియోజక వర్గం యువజన విభాగం అధ్యక్షు లుగా నియమితులైన మనోజ్ జూలియట్ (మింటు) అను వారి ని నియమిచారు.అందుకు కృతజ్ఞతలు గా నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, వారికి పదవులు కల్పించిన సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ శాలువా, బొకేతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా క్రైస్తవ పాస్టర్లకు, చర్చ్ మెంబర్లకు శాలువాలతో సన్మానించిన దీపిక వేణు రెడ్డి,అనంతరం పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో పాస్టర్లు స్టీఫెన్ రాజు, సూర్య ప్రకాష్, శ్రీకాంత్, చర్చి యూత్ శ్యాంబాబు, మెస్సి రోనాల్డో, సురేష్, చక్రి.. చర్చి డీకన్ బోర్డ్ పెద్దలు డేనియల్ శ్రీరామ్, అరుణ్ కుమార్, సాల్మన్ రాజ్, రూబెన్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా టీఎంహెచ్ స్కూల్ 1983- 84 టెన్త్ బ్యాచ్

## విద్యార్థుల ఆత్మీయ కలయిక

**విజయవాడ మే 25 సూర్య న్యూస్** స్థానిక చిట్టి నగర్ లోని టేనర్ మెమోరియల్ హై స్కూల్ 1983బి 84 సంవత్సరం టెన్త్ క్లాస్ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం



ఆదివారం కలరా హాస్పిటల్ వద్దనున్న ఎస్వీ కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఆనాడు స్కూల్లో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు కలుసుకొని తమ హైస్కూలు చదువుల ముచ్చట్లను ముచ్చటించుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని కుటుంబ సభ్యుల వివరాలను పంచుకున్నారు. ఇకపై ఏర్పాటుచేసే గెట్ టుగెదర్ కార్యక్రమాల్లో కలుసుకొని తమ స్నేహాన్ని కలకాలం కొనసాగించాలని తీర్మానించుకున్నారు. ఈ సందర్భంగా హైస్కూల్ మిత్రుల్లో ఒకరైన చిన్ని కృష్ణ తన గానామృతంతో స్నేహం మీద పలు పాటలను పాడి తన చిన్ననాటి స్నేహితులను అలరించారు. అనంతరం అంతా కలిసి గ్రూప్ ఫోటో దిగి కేరింతలు కొట్టారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి నిర్వహించిన మిత్ర బృందం శంకర్, చిన్ని కృష్ణ, సురేష్ బాబు, విజయ తదితరులకు స్నేహితులంతా అభినందనలు తెలియజేశారు.

## సారా భట్టీలు బై దాడులు

**అసిస్టెంట్ కమిషనర్ కెవిఎన్ ప్రభు కుమార్**

**చింతలపూడి మే 26 సూర్య న్యూస్ :** కెవిన్ ప్రభు కుమార్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఏలూరు వారి ఆదేశాల మేరకు సిహెచ్ అజయ్ కుమార్ సింగ్



ఆధ్వర్యం లో ఎన్ఫోర్స్ మెంట్ ఇన్స్పెక్టర్ వైవిఎన్ఎస్ ఫణి కుమార్ మరియు ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది తో కలిసి చింతలపూడి స్టేషన్ పరిధి లోని నాగిరెడ్డిగూడెం గ్రామంలో మూడు సారాయి తయారు చేస్తున్న బట్టీలు పై దాడులు నిర్వహించగా 43, లీటర్ల సారాయిని మరియు ఒక టీవీఎస్ ఎక్సెల్ సూపర్ మోటార్ సైకిల్ ను స్వాధీన పరుచుకుని దానికి సంబంధించిన పరారీ లో ఉన్న ముగ్గురి వ్యక్తులపై కేసు నమోదు చేయడమైనది. పారిపోయిన ముగ్గురు వ్యక్తులు యొక్క పేర్లు వివరములు భూక్య శీను, తండ్రి సేవయా నాగిరెడ్డిగూడెం వడిత్య బాలరాజు నాయక్, తండ్రి వెంకటేశ్వరరావు నాగిరెడ్డిగూడెం వోడిత్య రామదాసు తండ్రి వెంకటేశ్వరరావు నాగిరెడ్డిగూడెంతదుపరి తిమ్మిరెడ్డిపల్లి గ్రామంలో ఒక వ్యక్తి కనకళ్ల చెన్నారావు, తండ్రి నాగేశ్వరరావు వయసు 41,క్యాస్ట్ గౌడ తిమ్మిరెడ్డి పల్లి గ్రామం వద్ద నుండి పది లీటర్ల సారాయిని స్వాధీనిపరచుకుని సదురు వ్యక్తికి నాటు సారా సప్లై చేసిన వ్యక్తి ఇస్లావత్ గోపి, తండ్రి చిన్న, పై కూడా కేసు నమోదు చేసి, చెన్నారావుని అరెస్టు చేసి దర్యాప్తు నిమిత్తంఎస్ హెచ్ ఓ చింతలపూడి స్టేషన్ కి అప్పగించడమైనది.ఈ దాడుల్లో ఇన్స్పెక్టర్ ఫణి కుమార్ మరియుసిబ్బంది హెడ్కానిస్టేబుల్ సురేంద్ర, కానిస్టేబుల్స్ గిరి, సుధాకర్,ఆలీ, బికేఎన్ సింగ్, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్

**బాధితురాలి వద్దకే వెళ్లి ఫిర్యాదును స్వీకరించిన జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్**


**కాకినాడ బ్యూరో మే 26సూర్య న్యూస్** జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్ ) కార్యక్రమానికి వచ్చిన కాకినాడ పట్టణ గైగోలపాడుకు చెందిన



బాధితురాలు సలగాల లక్ష్మీకాంతమణి (వయస్సు 80 సంllలు) తన ఆరోగ్య సమస్యల నేపథ్యంలో పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో వాహనంలోనే ఉండిపోయారు. ఆమె వాహనంలో ఉన్న విషయాన్ని గమనించిన కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్, తన సేవా దృక్పథాన్ని చూపుతూ పీజీఆర్ఎస్ గది నుండి స్వయంగా జిల్లా పోలీస్ కార్యాలయం పార్కింగ్ లో ఉన్న ఆమె వాహనం వద్దకు వెళ్లి ఫిర్యాదు స్వీకరించి సమస్యను అడిగి తెలుసుకున్నారు.బాధితురాలు ఫిర్యాదులో గత నెల 30న తనకు జరిగిన అన్యాయంపై ఆమె ఫిర్యాదు చేస్తూ ఆవేదన వ్యక్తం చెయ్యగా నిందితులపై వెంటనే చర్య తీసుకుని ఈ సమస్యను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ ఆమెకు హామీ ఇచ్చి పంపినారు.

## ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి:పి.డి.ఎస్.యు

**హిందూపురంమే 26సూర్య న్యూస్:** స్థానిక పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థుల వద్ద టీ సి ల కు డబ్బులు డిమాండ్ చేస్తున్నా ఉపాధ్యాయు ల పై చర్యలు తీసుకోవాలెనని మండల విద్యా శాఖ అధికారి గంగప్ప మరియు ప్రసన్న కి వినతి పత్రం ఇచ్చిన పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం నాయకులు వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు టీసీలు ఇవ్వడానికి విద్యార్థుల తల్లిదండ్రులు దగ్గర డబ్బులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి. ఒక్కొక్క విద్యార్థి దగ్గర నుంచి 200 నుంచి 500 వరకు డబ్బులు ఇస్తేనే మీకు టీసీలు ఇస్తామని పాఠశాల హెచ్ఎంలు అంటున్నారు.ఈ డబ్బులు ఎందుకు కట్టాలి అని తల్లితండ్రులు అడగగా పాఠశాల అభివృద్ధి చేయడానికి ఈ డబ్బులు వసూలు చేస్తున్నామని చెప్తున్నారు




అని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కొరకు కోట్ల రూపాయల డబ్బులు ఖర్చు చేస్తున్నామని చెబుతున్న ఈ రకంగా ప్రభుత్వ పాఠశాలల్లో డబ్బులు వసూలు చేయడం సరికాదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో టీసీలు ఇవ్వడానికి డబ్బులు వసూలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పి డి ఎస్ యూ విద్యార్థి సంఘంగా కోరుతున్నాము లేనిపక్షంలో టిసిలు ఇవ్వడానికి డబ్బులు వసూలు చేస్తున్న పాఠశాల ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి,జిల్లా సహాయ కార్యదర్శి నందీశ్ మరియు పి డి ఎస్ యూ పట్టణ నాయకులు రాజా, వలిసాబ్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 27 మే, 2025

### టీడీపీ మండల కన్వీనర్ రేసులో

# గజ్జహళ్లి ముల్లా నబీరసూల్

**హొళగుంద మే 26 సూర్య న్యూస్:** మండల టిడిపి మండల కన్వీనర్ రేసులో గజ్జహళ్లి ముల్లా నబీరసూల్ కూడా రేసులో ఉన్నారని గజ్జహళ్లి గ్రామ టిడిపి కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గజ్జహళ్లి గ్రామంలోని టిడిపి కార్యకర్తలు,నాయకులు మాట్లాడుతూ మండలంలో పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ తన సాయ శక్తులతో పార్టీ అభివృద్ధి కోసం పోరాడుతున్న ఏకైక వ్యక్తి ముల్లా నబీరసూల్ అంటూ, అలాంటి వ్యక్తిని మండల కన్వీనర్ గా పార్టీ అధిష్టానం నిర్మించాలని మండలప్రజలు కోరారు. తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని పార్టీ కష్టాలలో ఉన్నప్పుడు పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలతోపాటు, అన్ని ఇతర కార్యక్రమాలలోనూ తనదైన శైలిలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ఆయన కృషి చేస్తున్నారన్నారు. టీడీపీ పార్టీలో ఆలూరు నియోజకవర్గం టిడిపి మైనార్టీ కార్యదర్శిగా, బూత్ కమిటి మెంబర్ గా పని చేసిన అనుభవం ఉన్నవాడు అలాగే కార్యకర్తలతో సన్నిహితంగా మెలిగే వాడని,గజ్జహళ్లి గ్రామంలో మాత్రమే దాదాపుగా 700 పైగా టిడిపి సభ్యత్వాలు చేయించిన ఏకైక వ్యక్తిగా పార్టీ నియోజకవర్గ నాయకులలో అభినందించబడ్డాడని గుర్తు చేశారు. పార్టీ కార్యక్రమాలలోనూ చురుకుగా మాట్లాడే, మంచి వాక్చతుర్యం కలిగి అందరిని కలుపుకు పోయే గుణం కలవాడిగా,పార్టీ నాయకులతో మంచి సత్సంబంధాలు కల్గినవాడని, మైనారిటీ నాయకులలో మంచి కార్యకర్తగా ఉండి మంచి నాయకత్వ లక్షణాలు కల్గిన వ్యక్తి అని అభివర్ణించారు. అధిష్టానం ముల్లా నబీరసూల్ మంచితనాన్ని గుర్తించి మండల కన్వీనర్గా అవకాశం కల్పించాలని మండల ప్రజలు, నాయకులు కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు గజ్జహళ్లి గ్రామ టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### రేషన్ డీలర్లతో రేషన్ సరుకుల

# పంపిణీకి సర్వం సిద్ధం

**హొళగుంద మే 26 సూర్య న్యూస్:** జూన్ 1వ తేదీ నుండి మండలంలోని అన్ని గ్రామాల రేషన్ షాపులలో రేషన్ డీలర్లే రేషన్ సరుకులను పంపిణీ చేయుటకు సర్వం సిద్ధం చేసినట్లు తహసిల్దారు నిజాముద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత విఆర్వోలు మరియు రేషన్ డీలర్లతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు . అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల భాస్కర్ రేషన్ వాహనాలను రద్దు చేస్తూ అలాగే ఎండీయు ఆపరేటర్లను తొలగిస్తూ ఆదేశాలు జారీ చేయటం అందరికీ తెలిసిందేనని, దీంతో ప్రభుత్వ నిర్ణయం మేరకు రేషన్ సరుకులను రేషన్ డీలర్లే పంపిణీ చేసేలా రేషన్ డీలర్లకు ప్రత్యేక ఆదేశాలను ఇచ్చామని, అలాగే రేషన్ షాపులలో ఉదయం 8 నుండి 2 గంటల దాకా, మరియు సాయంత్రం 4 గంటల నుండి 7గంటల దాకా నిత్యవసర రేషన్ సరుకుల పంపిణీ జరుగుతుందని, ఈ సమయంలో వినియోగదారులు తమ రేషన్ సర్కులను పొందవచ్చునని అన్నారు. అలాగే రేషన్ షాపుల వద్ద రద్దీ లేకుండా వినియోగదారులు సామరస్యంగా సరుకులను తీసుకునేలా, మరియు స్టాక్ రిపోర్టును సూచించే పట్టికను, రేషన్ షాప్ వద్ద తాగునీటి వసతులు కల్పిస్తూ, గుంపులు గుంపులుగా కాకుండా ఒక క్రమ పద్ధతిలో, సరుకులను ఎక్కువ రేటుకు అమ్మకుండా జాగ్రత్తలు పాటిస్తూ తగు చర్యలు చేపట్టాలని సూచించారు. రేషన్ డీలర్ల నుండి ఏవైనా సమస్యలు ఉన్నట్లు ప్రజల నుండి ఫిర్యాదులు అందితే అట్టి వారిపై శాఖా పరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఇకపై రేషన్ డీలర్లే రేషన్ సరుకులు పంపిణీ చేస్తారని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



### మహానాడుకు పెద్ద ఎత్తున

# మైనారిటీ సోదరులు తరలిరావాలి

**రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్.మహబూబ్ భాషా**

**పులివెందుల టౌన్ మే 26సూర్య న్యూస్:** ఈనెల కడపలో27,28,29, వ తేదీల్లో జరిగే మూడు రోజుల పసుపు పండగకు మైనారిటీలు సోదరులు తరలి రావాలని రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా పిలుపునిచ్చారు. అన్న ఎన్టీఆర్ జయంతి సందర్భంగా జరుపుకునే పండుగ మహానాడు నాడు అన్న ఎన్టీఆర్ పేద, బడుగు, బలహీన వర్గాల కోసం స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆయన అన్నారు. పార్టీ స్థాపించిన 6 నెలలోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించిన ఘనత ఒక ఎన్టీఆర్ కే సాధ్యమని తెలిపారు. పేద ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత అన్న ఎన్టీఆర్ కే దక్కుతుందని అదే వరవడిని కొనసాగిస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టించిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని అభివృద్ధి అంటే చంద్రబాబు చంద్రబాబు అంటే అభివృద్ధిని ఆయన అన్నారు. ఐటి మరియు అనేక పరిశ్రమలు స్థాపించిన విజన్ ఉన్న గొప్ప నాయకుడు, అమరావతి సృష్టికర్త చంద్రబాబు అని అన్నారు. 2019 వైసీపీ పాలనను అంతమొందించడానికి సాగిస్తే పాదయాత్ర లేదంటే దండయాత్ర అని యువగలం పాదయాత్రతో చరిత్ర సృష్టించి తనను తాను నాయకుడిగా మలచుకోని పార్టీకి కార్యకర్తలకి అండగా ఉంటూ కార్యకర్తలే నా కుటుంబం అంటూ ముందుకు నడుస్తూన్న యువ నాయకుడులోకేష్ అని అన్నారు. దేశంలో ఏదైనా సెక్యులర్ పార్టీ ఉందంటే అది తెలుగుదేశం పార్టీ అని పార్టీ స్థాపించిన నుంచి మైనార్టీలు పార్టీకి అండగా ఉన్నారని మరీ ముఖ్యంగా 2019-2024 జగన్ అరాచక పాలనలో మైనారిటీలు తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్నారని తెలిపారు. 2024లో పార్టీ అధికారం రావడానికి మైనార్టీల కృషి ఎంతో ఉందని ఇకముందు కూడా పార్టీకి అండగా ఉంటారని మైనారిటీ సోదరులందరూ కలిసి పెద్ద ఎత్తున మహానాడుకు తరలిరావాలని ఈ పసుపు పండగా మహానాడును జయప్రదం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.



# తెలుగుదేశం పార్టీ మహానాడుకు తరలిన టీడీపీ కుటుంబ సభ్యులు

### మైలవరం నియోజకవర్గం నుంచి భారీగా వెళ్లిన టీడీపీ శ్రేణులు

### జెండా ఊపి టీడీపీ మహానాడు కాన్వాయ్ ప్రారంభించిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు

**ఎన్టీఆర్ బ్యూరో మే 26 సూర్య న్యూస్ :** కడపలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి మైలవరం నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు సోమవారం భారీగా తరలివెళ్లారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద టీడీపీ మహానాడు కాన్వాయ్ ను మైలవరం శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వసంత వెంకట కృష్ణప్రసాదు టీడీపీ జెండాను ఊపి లాంఛనంగా ప్రారంభించారు. జోహార్ అన్న ఎన్టీఆర్, జిందాబాద్ తెలుగుదేశం పార్టీ, వర్ధిల్లాలి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం, వర్ధిల్లాలి నారా లోకేష్ నాయకత్వం అంటూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ తెలుగు జాతి ప్రజల ఆత్మగౌరవం కోసమే తెలుగుదేశం పార్టీ ఏర్పడిందన్నారు. అన్న ఎన్టీఆర తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ఉమ్మడి ఏపీలో టీడీపీని అధికారంలోకి తెచ్చారన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రివర్యులు నారా



చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ టీడీపీని సమర్ధవంతంగా నడిపిస్తూ పార్టీని తిరుగులేని శక్తిగా మార్చారన్నారు. పేద ప్రజల సంక్షేమానికి పునాదులు వేసింది తెలుగుదేశం పార్టీ అన్నారు. పేదల కనీస అవసరాలైన కూడు, గుడ్డ, నీడ కల్పించాలనే ప్రధాన ఆశయంతో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవిం చిందన్నారు. అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా తెలుగు దేశం పార్టీని సీఎం చంద్రబాబునాయుడు నడిపిస్తూ పాలనలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఉమ్మడి ఏపీని సీఎం చంద్రబాబు ఎలా అభివృద్ధి చేశారో విభజించబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కూడా అదే విధంగా అభివృద్ధి చేసేందుకు సీఎం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. కడపలో నిర్వహించనున్న మహానాడు కార్యక్రమానికి తరలివెళ్లేందుకు మైలవరం నియోజవర్గంలోని అన్ని మండలాల నుంచి భారీగా తరలివచ్చిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### నేషనల్ క్యాంపులో పాల్గొన్న ఎస్.కే.పి కళాశాల

# ఎన్.సి.సి విద్యార్థులు

**గుంతకల్లు మే 26 సూర్య న్యూస్ :** స్థానిక ఎస్..కే.పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) గుంతకల్లు లో ఫైనల్ బీఎస్సీ చదువుతున్న వి. శ్రీభవాని, డి. శివకృష్ణ నేషనల్ క్యాంప్ లో పాల్గొనడం జరిగింది. ఆంధ్రప్ర దేశ్ మరియు తెలంగాణ డైరెక్టరేట్, నిజామాబాద్ 9 తెలంగాణ బెటాలియన్ అడ్వాన్స్ లీడర్షిప్ క్యాంప్ -॥ 14 మే నుండి 25 మే 2025 వరకు నిర్వహించారు. ఈ క్యాంపులో మొత్తం ఐదు రాష్ట్రాల ఎన్సిసి విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, ఛత్తీస్గడ్ మరియు ఒరిస్సా రాష్ట్రాలకి చెందినటువంటి ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు. క్యాంపులో భాగంగా ఎన్సిసి విద్యార్థులకు ఫిజికల్ యాక్టివిటీస్, డ్రిల్, ఉత్తమ అధ్యాపకులచే కమ్యూనికేషన్ స్కిల్స్, భాగ్యశ్రీ చే మోటివేషనల్ స్పీచ్, ఎస్.ఎస్.బి క్లాసెస్, మరియు కల్చరల్ యాక్టివిటీస్ నిర్వహించారు. వివిధ రకాల పోటీలను నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ క్యాంప్ ఎన్సిసి విద్యార్థులకు అనేక విధాలుగా ఉపయోగపడుతుంది అని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అడ్వాన్స్ లీడర్షిప్ క్యాంప్ -%××% 2025 లో పాల్గొన్న ఎస్. కే. పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్సిసి విద్యార్థులు వి. శ్రీ భవాని మరియు డి. శివకృష్ణ ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఏ. లక్ష్మయ్య , వైస్ ప్రిన్సిపాల్ ఏ. రవిశంకర్ శర్మ, ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ సి. బాలకృష్ణ, ఇతర అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మరియు కళాశాల విద్యార్థులందరూ వి. శ్రీ భవానిని డి. శివకృష్ణను అభినందించారు.



# రేషన్ వాహనాలు ఇంకా కనుమరుగే

**రేషన్ డీలర్లే ఇకనుండి పంపిణీ**

**చౌడేపల్లి మే 26 సూర్య న్యూస్ :** జూన్ 1వ తేదీ నుండి మండలంలోని అన్ని గ్రామాల రేషన్ షాపులలో రేషన్ డీలర్లే రేషన్ సరుకులను పంపిణీ చేయుటకు సర్వం సిద్ధం చేసినట్లు తహాశిల్దారు హనుమంతు అన్నారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత విఆర్వోలు మరియు రేషన్ డీలర్లతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మరియు పౌరసర ఫరాల శాఖ మంత్రి నాదెండ్ల భాస్కర్ రేషన్ వాహనాలను రద్దు చేస్తూ అలాగే ఎండీయు ఆపరేటర్లను తొలగిస్తూ ఆదేశాలు జారీ చేయటం అందరికీ తెలిసిందేనని, దీంతో ప్రభుత్వ నిర్ణయం మేరకు రేషన్ సరుకులను రేషన్ డీలర్లే పంపిణీ చేసేలా రేషన్ డీలర్లకు ప్రత్యేక ఆదేశాలను ఇచ్చామని,అలాగే రేషన్ షాపులలో ఉదయం 8 నుండి 2 గంటల దాకా, మరియు సాయంత్రం 4 గంటల నుండి 7గంటల దాకా నిత్యవసర రేషన్ సరుకుల పంపిణీ జరుగుతుందని,ఈ సమయంలో వినియోగదారులు తమ రేషన్ సర్కులను పొందవచ్చునని అన్నారు. అలాగే రేషన్ షాపుల వద్ద రద్దీ లేకుండా వినియోగదారులు సామరస్యంగా సరుకులను తీసుకునేలా, మరియు స్టాక్ రిపోర్టును సూచించే పట్టికను, రేషన్ షాప్ వద్ద తాగునీటి వసతులు కల్పిస్తూ, గుంపులు గుంపులుగా కాకుండా ఒక క్రమ పద్ధతిలో, సరుకులను ఎక్కువ రేటుకు అమ్మకుండా జాగ్రత్తలు పాటిస్తూ తగు చర్యలు చేపట్టాలని సూచించారు. రేషన్ డీలర్ల నుండి ఏవైనా సమస్యలు ఉన్నట్లు ప్రజల నుండి ఫిర్యాదులు అందితే అట్టి వారిపై శాఖా పరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఇకపై రేషన్ డీలర్లే రేషన్ సరుకులు పంపిణీ చేస్తారని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు,డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



### తిరుపతమ్మ తల్లి దేవాలయంలో...

# మధ్యాహ్న దర్శనాలు నిలిపివేతతో భక్తుల ఇక్కట్లు..!

**ఎన్టీఆర్ బ్యూరో మే 26 సూర్య న్యూస్:** జిల్లాలో విజయవాడ కనకదుర్గ తల్లి దేవాలయం తర్వాత అత్యంత ప్రాశస్త్యమైన దేవాలయం శ్రీ తిరుపతమ్మ తల్లి దేవాలయం పెనుగంచిప్రోలు కు శ్రీ తిరుపతమ్మ తల్లి దర్శనానికి ప్రతిరోజు వేలాదిగా భక్తులు వస్తుంటారు. అయితే రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా తిరుపతమ్మ తల్లి దేవాలయంలో మాత్రం ఆది ,శుక్రవారం మినహా మిగతా రోజుల్లో మధ్యాహ్నం ఒంటిగంట నుండి మూడు గంటల వరకు దర్శనాలు నిలిపి వేస్తున్నారు. ఈ దేవాలయానికి భక్తులు రాష్ట్రం నలుమూలల నుండి అంతేగాక తెలంగాణ రాష్ట్రం నుంచి కూడా భక్తులు వస్తూ ఉంటారు. దూర ప్రాంతాల నుండి రావాలంటే 12 గంటల వరకు సమయం పడుతుంది. భక్తులు పొంగళ్ళు చేసుకొని అమ్మవారి దర్శనానికి వెళ్లేసరికి ఆలయంతలుపులుమూసివేస్తున్నారు. మధ్యాహ్నం ఒంటిగంట నుండి దేవాలయ తలుపులు మూసి వేయడంతో భక్తులు రెండు గంటల పాటు దేవాలయంలోనే అమ్మవారి దర్శనం కోసం పిల్లాపాపలతో పడిగాపులు పడాల్సి వస్తుంది. అసలుఆ టైంలో ఆలయంలో అమ్మవారికి ఎటువంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు, మరి ఎందుకు ఆలయ తలుపులు మూసి వేస్తున్నారని భక్తులు ప్రశ్నిస్తున్నారు. విజయవాడ కనకదుర్గమ్మ దేవాలయంలో సైతం మధ్యాహ్నం 12 45 నిమిషాలకు నివేదన కోసం కొద్ది సేపు బ్రేక్ ఇస్తారు. అంతేతప్ప గంటల తరబడి దేవాలయాన్ని మూసివేయరు. పెనుగంచిప్రోలు దేవాదాయ శాఖ అధికారులు ఈ నిబంధన పెట్టడం వలన భక్తులు దూర ప్రాంతాల నుంచి వచ్చి అమ్మవారి దర్శనానికి ఆలస్యం అవటం వలన ఇబ్బందులు పడటమే గాక తిరుగు ప్రయాణంలో రాత్రిపూట పలు ప్రమాదాలకు కూడా గురవుతున్నారు. తిరుమల శ్రీ వేంకటేశ్వరుని కూడా ఇంత బ్రేక్ ఇవ్వరు. దేవాదాయ శాఖ అధి కారులు , వైదిక కమిటీ, పాలక మండలి, ఒకసారి పునరాలోచన చేసి అమ్మవారికి నివేదన సమయంలో కొద్దిసేపు మాత్రం బ్రేక్ ఇచ్చి మిగతా సమయంలో భక్తులకు అమ్మవారి దర్శనాలను ఏర్పాటు చేయాలని అమ్మవారి భక్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.



### నియోజకవర్గ ఏమ్మార్పీయస్...

# నూతన కమిటీ ఏంపిక

**శింగనమల మే 26సూర్య న్యూస్ :** నియోజకవర్గం లో ఏమ్మార్పీయస్ నూతన కమిటీని పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఏంపిక చేసినట్లు ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు చిన్న జలాలపురం ఓబులేష్ తెలియజేశారు. ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు బం డారు కదిరప్ప, ఎంఈఎఫ్ తాలూకా అధ్యక్షులు నల్లప్ప,ఆర్ ఏంపీ వైద్యులు రాము, ఆంజనేయులు, ఏమ్మార్పీయస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర హాజరయ్యారు. ఏమ్మార్పీయస్ నియోజకవర్గ కమిటీ అధ్యక్షులుగా శింగనమల నరేంద్ర,ఎంఎస్పీ అధ్యక్షులుగా వెంకటాపురం కిరణ్,ఉపాధ్యక్షులుగా శివపురం చిన్నా,నాగలింగ,అధికార ప్రతినిధిగా కల్లుమడి పవన్,ప్రధాన కార్యదర్శులుగా నాగేంద్ర, కార్యదర్శిగా రఘురామ్,అంజిలను ఏకగ్రీవంగా ఏంపిక చేయడం జరిగింది.



# ఉగ్రవాదం మతోన్మాదం నశించాలని సిపిఎం సమైక్యతా ర్యాలీ

**కాకినాడ బ్యూరో మే 26సూర్య న్యూస్ :** ఏ మతమైనా ఏ కులమైనా మనమంతా భారతీయులమే అంటూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం కాకినాడ జిజిహెచ్ ఎదురుగా ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నుండి ఇంద్రపాలెం వంతెన ఎదురుగా ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు సమైక్యతా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కమిటీ సభ్యులు కె సత్తిరాజు, అంబేద్కర్ ఉద్యమ సీనియర్ నేత అయితాబత్తుల రామేశ్వరరావులు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వమే భారతీయ విశిష్టత అని పేర్కొన్నారు. పెహల్గాం ఉగ్రదాడి నేపధ్యంలో దేశమంతా కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలబడిందన్నారు. అయితే కేంద్ర పాలకులు మనదేశ సార్వభౌమత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టడం శోచనీయమన్నారు. బీజేపీ మంత్రులు, నాయకులు సైనిక అధికారుల పట్ల మాట్లాడుతున్న తీరు చాలా అభ్యంతరకరంగా ఉందన్నారు. పీఎం, ప్రభుత్వ పెద్దలు ఈ విషయంలో ఏమీ పట్టనట్టు వ్యవహరించడం సమంజసంగా లేదన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికులకు జోహార్లు అర్పిస్తున్నామన్నారు. ఉగ్రదాడిని ఆధారం చేసుకుని దేశంలో మతవిభజన తీసుకు రావాలని ప్రయత్నిస్తున్న స్వార్ధపర శక్తులకు ప్రజలంతా తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఏ మతమైనా, ఏ కులమైనా మనమంతా భారతీయులమే అనే స్ఫూర్తితో దేశ సమగ్రత, మతసామరస్యం కోసం ప్రతిఒక్కరూ నిలబడాలని సిపిఎం కోరుతుందన్నారు. ఈ ర్యాలీలో సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, నగర కమిటీ సభ్యులు మలక వెంకట రమణ, నాగాబత్తుల సూర్యనారాయణలతో పాటు మేడిశెట్టి వెంకటరమణ, చంద్రమళ్ళ పద్మ, కె వీరబాబు, సిహెచ్ విజయ్ కుమార్, జె శేషు, ఎస్. వాసు, శ్రీకాంత్, దుర్గా ప్రసాద్, రవి, భారతి, రాణి, పుష్ప, మంగతాయారు, కృష్ణవేణి, కుమారి, హుస్సేన్, వర్మ, అబ్బాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.







EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## టిడిపి మహానాడును
# విజయవంతం చేయండి

:మాసూల చంద్రమోహన్

**శింగనమల మే 26సూర్య న్యూస్ :** కడపలో ఈ నెల 27, 28, 29 తేదీలలో మూడు రోజుల పాటు నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ



రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసూల చంద్రమోహన్ తెలియజేశారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ టిడిపి మహానాడు మూడు రోజుల పాటు నిర్వహిస్తుండటం సంతోషకరమని తెలియజేశారు.టిడిపి ఆవిర్భావం అనంతరం కడపలో మహానాడు మొదటిసారి నిర్వహిస్తుండటం,చంద్రబాబు 75 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో జరుగుతున్న మహానాడు కావడం మరో ప్రత్యేకతని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేశారు.

## తెలుగు వారి గుండె చప్పుడు నుండి...
# పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ

**కాకినాడ బ్యూరో మే 26సూర్య న్యూస్** తెలుగువారి గుండె చప్పుడు నుండి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కోకోఆర్డినేటర్






కటకంశెట్టి వెంకట ప్రభాకర్ పేర్కొన్నారు.ఈనెల 27, 28, 29 తేదీలలో కడపలో జరగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కోకోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పయనమయ్యారు. సోమవారం కాకినాడ రూరల్ నియోజకవర్గం నుండి 2 బస్సులు, 10 కార్లలో సుమారు 100 మంది నాయకులు, కార్యకర్తలు మహానాడు సభకు బయలుదేరారు. ఈ వాహనాలను కటకంశెట్టి బాబి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కటకంశెట్టి బాబి మాట్లాడుతూ తెలుగువారి గుండె చప్పుడు నుండి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆనాడు అన్న నందమూరి తారక రామారావు ప్రతిఒక్కరికీ "కూడు, గూడు, గుడ్డ" ఉండాలనే సంకల్పంతో పార్టీని ప్రారంభించడం జరిగిందని నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో పార్టీని సమర్థవంతంగా నడిపించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహానాడు కార్యక్రమం ద్వారా పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేసే దిశగా కార్యచరణ రూపొందించడంతో పాటు భవిష్యత్ ప్రణాళిక సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రాందేవు సీతయ్య దొర, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట ప్రకాష్ గౌడ్, కంజు నెహ్రూ, నురుకుర్తి వెంకటేశ్వరరావు, కాకర్లపల్లి చలపతిరావు, ఏటుకూరి నాగమణి, ముమ్మిడి పుష్పలత, చోడిశెట్టి కృష్ణ, సవరపు సత్తిబాబు, మార్కండేయులు, ధవులూరు కృష్ణకాంత్, లోవరాజు, చిట్టిబాబు, కారుకొండ శ్రీనివాస్, గరికిన రమణ, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలు దొంగలించారని...
# పోలీసులకు ఫిర్యాదు

**చౌడేపల్లి మే 26 సూర్య న్యూస్ :** మండలం కేంద్రంలో గల మండలం పరిషత్ కార్యాలయం ముందు భాగంలో భారతీయ జనతా పార్టీ తరపున ప్రధానమంత్రి నరేంద్ర



మోడీ,కేంద్ర హోంమంత్రి అమీషా,రాష్ట్ర అధ్యక్షురాలు పురంధరేశ్వరి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,జిల్లా బిజెపి అధ్యక్షులు జగదీశ్వర నాయుడు ఫోటోలతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు కడియాల మనోహర్, నాయకులు గందోడి ప్రవీణ్ కుమార్, కుమ్మర రెడ్డప్ప,శేఖర్ బాబు, పోటోలతో రెండు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశామని,అయితే గుర్తుతెలియని వ్యక్తులు రాత్రికి రాత్రే మా రెండు ఫ్లెక్సీలను ఫ్రేమ్ లతో సహా చోరి చేసుకుని వెళ్ళిపోయారని,కావున మా ఫ్లెక్సీలను దొంగతనం చేసిన వ్యక్తులపై చట్టం రిత్యా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ మండలాధ్యక్షులు కడియాలు మనోహర్ పోలీసులకు పిర్యాదు చేశారు.

## జేసీ ప్రభాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన
# యాడికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు






**తాడిపత్రి 26 సూర్య న్యూస్ :** తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తాడిపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో యాడికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తన వంతు కర్తవ్యం గా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన కోడూరు నీలకంఠేశ్వర్ రెడ్డి, సింహ చౌదరి, చందు, ఫిరోజ్, కుళ్లాయి లకు యాడికి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు , యాడికి తహసిల్దార్ ప్రతాపరెడ్డి, వాగ్దేవి కరస్పాండెంట్ శివప్రసాద్ రెడ్డి రక్తదానం నిర్వహించిన దాతలకు ప్రశంస పత్రాలు అందజేశారు.

# శ్రీశైలంలో యోగశిక్షణా కార్యక్రమం

### యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా దేవస్థానంలో యోగశిక్షణా
### మే 31వ తేదీన ప్రధానాలయ ముందుభాగంలో గల గంగాధరమండపం వద్ద యోగ కార్యక్రమం
### జూన్ 21వ తేదీనఅంతర్జాతీయయోగాదినోత్సవం నిర్వహణ ఈఓ ఎమ్.శ్రీనివాసరావు

**శ్రీశైలం(దేవస్థానం),మే 26 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం యోగా కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని ఈ మేరకు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఈఓ శ్రీనివాసరావు అధికారులు ఆదేశించారు. అనంతరము ఆయన మాట్లాడుతూ యోగ మనసుకు శాంతికి విశ్రాంతిని ఇవ్వగలుగుతుందని అన్నారు.ఈనెల 22న జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో ఆదేశించినట్లుగా కార్యక్రమాలకు అన్ని విభాగాలు కూడా పరస్పర సమన్వయంతో ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు.నంద్యాల జిల్లాలో నాలుగు పర్యాటక ప్రాంతాలలో ప్రత్యేకంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 31న గంగాధర మండపం వద్ద ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించబడుతుంది.ఈ జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఈఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ మన భారత దేశంలో ఎన్నో వేల సంవత్సరాల నుండి అభివృద్ధి చెందిన శాస్త్రాలలో యోగా శాస్త్రం ఒకటి అని అన్నారు.యోగా మనసుకు శాంతిని విశ్రాంతిని ఇవ్వగలుగుతుందన్నారు.







యోగా అనేది మనసుతో పాటు శరీరానికి కూడా సంబంధించినది అన్నారు. మనిషి తన శరీరాన్ని సాధనగా చేసుకుని మనసును మార్గంగా చేసుకుని చేసే అద్భుత ఆధ్యాత్మిక యాత్రగా ఈ యోగాలు చెప్పవచ్చునని అన్నారు.అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ యోగా శిక్షకులు యోగా చార్య గందవళ్ళ బాలసుబ్రమణ్యం ఒంగోలు వారు అందరి చేత యోగాసనాలు చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అవసరానికి కూడా వివరణ ఇస్తూ యోగాపరమైన అంశాలను ఆధునిక వైద్యా విజ్ఞానంతో అనుసంధానం చేస్తూ ఆయా విశేషాలను యోగ వలన కలిగే ప్రయోజనాలను పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరిక ఆసనాలు శ్వాసపై ధ్యాస, ధ్యానము, ప్రా ణయామం ముద్రలు మొదలైనవి యోగాలను ప్రధాన క్రియలు అని చెప్పారు. ఆరోగ్యకరమైన జీవితము సుఖసంతోషాలతో పాటు మానసిక ప్రశాంతత మొదలైనవి కూడా యోగ సాధన ద్వారా పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తడాసనము, వృక్షాసనము, వక్రాసనం, ఉత్తనా పాదాసనము, పవనము క్తాసనము, అర్ధహలాసనం, పాదాహస్తనము, దండాసనము మొదలైన పలు యోగాసనాలను చేయించారు.ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, పలు విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున
# వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

: శాసనసభ్యులు రోషన్ కుమార్

**చింతలపూడి మే 26 సూర్య న్యూస్:** ప్రభుత్వాసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వచ్చే మూడు నెలల లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున



వైద్యులు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, అత్యవసర మందులు ఎటువంటి కొరత లేకుండా చూడాలని చింతలపూడి నియోజకవర్గం ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ అన్నారు.చింతలపూడి మండలం సోమవారం నాడు చింతలపూడి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి హాజరై వైద్యులకు మరియు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కోంద్రు దేవా, గుమ్మిశెట్టి భారతీ లకు వైద్య సేవలపై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగాలతో ఏరియా హాస్పిటల్ కి వస్తున్న రోగులకు మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. రోగులతో మర్యాదపూర్వకంగా నడుచుకొని నడుచుకోవాలని తెలిపారు. ఏరియా హాస్పిటల్ లో రోగుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు, పట్టించుకోవడంలేదని, అనే మాటలు వినిపించకూడదని, అందరూ బాధ్యతగా పనిచేయాలని, ఇది మన హాస్పిటల్ అందరం కలిసికట్టుగా పనిచేసి కూటమి ప్రభుత్వానికి పేరు తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ఏ. నారాయణరావు , ఆర్ఎంఓ డాక్టర్ దీప్తి, గైనకాలజిస్ట్ డాక్టర్ విజయలక్ష్మి, నర్సింగ్ సూపర్డెంట్ కృష్ణవేణి మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన వర్గాల అభివృద్ధికి ధర్తీ ఆబా జన్
# జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్

**జిల్లాలో 07 గ్రామాలు ఎంపిక: జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా**

**కర్నూలు మే 26సూర్య న్యూస్:** గిరిజన వర్గాల సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ పథకం ద్వారా దేశంలోని 549 జిల్లాల్లోని 63,843 గిరిజన గ్రామాలను మార్చడం లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.500 లేదా అంతకంటే ఎక్కువ జనాభా కలిగిన, కనీసం 50% గిరిజన నివాసితులు కలిగిన జిల్లాల్లోని గ్రామాలలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం,



సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం ఈ పథకం లక్ష్యం అన్నారు.. వ్యక్తిగత మరియు కమ్యూనిటీ స్థాయిలో హౌసింగ్, రోడ్లు, ఎల్పిజి తదితర మౌలిక వసతుల కల్పన, వైద్య ఆరోగ్యము, పోషకాహారము,విద్య, శిక్షణ, విద్యుదీకరణ, కనెక్టివిటీ, ఆర్థిక సాధికారత లక్ష్యాలతో 17 శాఖల ద్వారా ఈ పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.కర్నూలు జిల్లా లో 07 గ్రామాలను ఈ పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.మంత్రాలయం మండలం లోని పరమాన్ దొడ్డి, నెరణికి, హొళగుంద మండలం లోని హొళగుంద, కోగిలతోట, మద్దికెర మండలం లోని పెరవలి, మద్దికెర (తూర్పు), హంపా గ్రామాలను ఈ పథకం కింద అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు.

# దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం

**శింగనమల మే 26 సూర్య న్యూస్ :** నియోజకవర్గంలోని పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 84 వ సోమవారం అన్నదాన కార్యక్రమం



నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు.అన్ని దానాలకన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు.పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్ .ఓబులేసు,యం.వి సుబ్బయ్య,గంగాధర, బిజేపి పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కొరకు ఇసుక ర్యాంపుల నుండి
# టన్నుకు 25 రూపాయలు కేటాయింపు

**తాళ్లపూడి మే 26 సూర్య న్యూస్ :** మండలంలోని ప్రక్కిలంక గ్రామ పంచాయతీలో ఉన్న ఇసుక ర్యాంపు నిమిత్తం ఆర్డీవో రాణి సుస్మిత ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణను



ఆదివారం నిర్వహించారు ఈ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి రెవెన్యూ సిబ్బంది , పంచాయతీ సిబ్బంది మరియు విలేకరులు తప్ప గ్రామ ప్రజలు ఎవరు హాజరు కాకపోవడం విశేషం ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది రవి మాట్లాడుతూ ఇసుక ర్యాంపుల నిర్వహకులు మాట్లాడుతూ ప్రక్కిలంక గ్రామ అభివృద్ధి కొరకు నిధులు ఏర్పాటు చేస్తే బాగుంటుందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లిపూడి రాజేష్ అనే వ్యక్తి మాట్లాడుతూ ఇసుక ర్యాంపుల వల్ల




పలు ప్రమాదాలు జరుగుతున్నాయని అలాగే లారీలపై టార్పాలిన్ లేకుండా ఇసుకను రవాణా చేస్తున్నారని ఆరోపిస్తూ వినతి పత్రాన్ని అందించారు అనంతరం ఆర్డిఓ మాట్లాడుతూ రోడ్ల పై ఇసుక వలన ప్రమాదాలు జరుగుతున్నట్లు గమనించారుఈ సందర్భముగా లారీల పై నుండి జారీ పడిన ఇసుకను రోడ్లపై నుండి ఇసుకను తొలగించాలని ర్యాంపు నిర్వహకులకు ఆదేశాలు జాతి చేస్తామని అన్నారు.ఈ విధంగా గ్రామాల అభివృద్ధికి అలాగే గ్రామాలలో రోడ్లు వేయడానికి ఉపయోగకరంగా ఉండాలని ప్రతి ఇసుక ర్యాంపు నుండి ఒక మెట్రిక్ టన్నుకు 25 రూపాయలు చొప్పున పంచాయతీలకు కేటాయిస్తున్నట్లు ఆమె తెలిపారు మరియు రెండు మూడు రోజుల్లో ఇసుక ర్యాంపుల నుండి డంపింగ్ యార్డ్ కు ఇసుకను తరలించడం ముగుస్తుందని జూన్ నెలలో వర్షాలు మొదలవుతాయని కాబట్టి ర్యాంపులను మూసేసే అవకాశాలు ఉన్నాయని ఈ సందర్భముగా ఆర్డీవో రాణి సుష్మిత తెలియజేశారు.

# భూ కబ్జాదారుల పై ఉక్కుపాదం మోపుతున్న తాహాశిల్దార్

**చౌడేపల్లి మే 26 సూర్య న్యూస్ :** మండలం లోని 19 గ్రామ పంచాయతీ లలో ఎక్కడ చూసినా అసైన్మెంట్ భూములు గతం లో విచ్చల విడిగా అమ్మడం,కొనడం జరిగింది,అంతే కాకుండా సదరు అసైన్మెంట్ భూములు ఇతర కులస్తులకు కూడా అమ్మడం జరిగినది.ఐతే అసైన్మెంట్ ఆక్ట్ 1977 ప్రకారం అసైన్మెంట్ భూమిని వంశపారంపర్యంగా అనుభవించు కోవాలి, ఇతరులకు అన్యాక్రాంతం చేయకూడదు. అలా చేసిన యెడల అసైన్మెంట్ పెట్టాను సంబంధిత తాహాశిల్దార్ రద్దు పరచవచ్చు ను.అంతే కాకుండా అసైన్మెంట్ ఆక్ట్ ప్రకారం ఎవరైతే డి.ఫాం పట్టా పొంది నాలుగైదు సంవత్సరాలు భూమిని సాగు చేయకుండా వదిలి వేస్తారో అటువంటి భూములను కూడా రద్దు చేసే అధికారము తాహాశిల్దార్ కు ఉంటుంది.ఐతే ఏ భూమిని ఐతే రద్దు పరుస్తున్నారో ఆ భూమికి సంబంధించిన డిఫాం పట్టాదారు కు గాని,వారి వారసులకు గాని ముందస్తుగా నోటీసులు ఇచ్చి తర్వాత సదరు పెట్టాను రద్దు పరచాలి.ఆ తర్వాత సదరు భూమిని అనాధీనంగా మార్చాలి.అనాధీనంగా మార్చిన తర్వాత ఎవరైనా సదరు భూమికి పట్టా కోసం దరఖాస్తు చేసుకుంటే గ్రామ పంచాయతీ కార్యాలయం లో నోటీసు



బోర్డులో సదరు భూమి తాలుకూ వివరాలు ఉంచాలి.అప్పటికీ ఎవరూ ఆక్షేపణ చేయకపోతే అప్పుడు డి.ఫాం పట్టా ఇవ్వడానికి సిఫార్సుచేసి సదరు భూమి తాలుకు వివరాలు అసైన్మెంట్ కమిటీ దృష్టిలో ఉంచాలి.అసైన్మెంట్ కమిటీ ఆమోదం తెలిపిన పిదప డి.ఫాం పట్టా ఇవ్వాలి.ఐతే కొందరు గ్రామ రెవిన్యూ అధికారులు,తాహాశిల్దార్లు ఎటువంటి పట్టా రద్దు పరచకుండా ఇతరులకు పట్టాదారు పాసుపుస్తకాలు చేశారు.ఇటువంటి భూములు చౌడేపల్లి మండలం లో సుమారు రెండు మూడు వందల ఎకరాలు కలవు.కావున ఇలా తప్పుడు పట్టాదారు పాసుపుస్తకాలు తయారు చేసిన గ్రామ రెవిన్యూ అధికారుల పైన, తాహాశిల్దార్ లో పైన,చేయించిన వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.ఐతే ఎక్కడ కూడా ఇలా సంఘటనలు జరిగిన దాఖలాలు లేవు.ఐతే ఈమధ్య ఇటువంటి భూములను గుర్తించాలని ఒక స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు తాహాశిల్దార్ కు వినతి పత్రం ఇచ్చినట్లు తెలుస్తుంది.వాళ్ళ చొరవ తోనే ప్రస్తుతం ప్రతి గ్రామ పంచాయతీ లో అసైన్మెంట్ భూములు ఆక్రమణ,పశువులు బీడులు, పసలమందలు, గుట్టలు, ప్రభుత్వ భూములను ఆక్రమణ చేయకూడదని దండోరా లు చేయుచున్నారు.

సూర్య
మంగళవారం 27 మే, 2025

# ఎస్సీ కాలనీకి రహదారిని కల్పించండి

**సీతారామపురం మే 26 సూర్య న్యూస్** మండలంలోని సింగారెడ్డి పల్లి గ్రామం లోని ఎస్సీ కాలనీకి రహదారిని కల్పించాలని కోరుతూ సింగారెడ్డి పల్లి ఎస్సీ కాలనీవాసులు



ఎంపీడీవో భాస్కర్ రావు కు వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం గతంలో ఎస్సీ కాలనీకి మట్టి రహదారి ఉండేదని ప్రస్తుతం ఆ రహదారిపై సిమెంటు రోడ్డు మంజూరైనట్లు అధికారులు తెలిపారన్నారు. అయితే అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రహదారిని ఆక్రమించి మరుగుదొడ్లు నిర్మించుకోవడంతో సిమెంటు రోడ్డు పనులు ఆగిపోయాయని తద్వారా తమ కాలనీకి వెళ్లేందుకు రాకపోకలు సాగించేందుకు రహదారిని కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. అందువల్ల పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఎస్సీ కాలనీ వాసులకు రహదారిని కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

# టిడిపి మహానాడును... విజయవంతం చేయండి

**38వ వార్డు ఇంచార్జ్ దే రెడ్డి శివ నాగిరెడ్డి**

**నంద్యాల మే 26 సూర్య న్యూస్** కడపలో ఈ నెల 27, 28, 29 తేదీలలో మూడు రోజుల పాటు నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ



పార్టీ సీనియర్ నాయకులు 38వ వార్డు ఇంచార్జ్ దే రెడ్డి శివ నాగిరెడ్డి పత్రిక ప్రకటన ద్వారా తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి మహానాడు మూడు రోజుల పాటు నిర్వహి స్తుండటం సంతోషకరమని తెలియజేశారు. టిడిపి ఆవిర్భావం అనంతరం కడపలో మహానాడు మొదటిసారి నిర్వహిస్తుండటం, చంద్రబాబు 75 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో జరుగుతున్న మహానాడు కావడం మరో ప్రత్యేకతని అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేశారు.

# ఆధార్‌తో ఖాతాలను.. అనుసంధానం చేసుకోవాలి

**పోస్టల్ సూపరింటెండెంట్**

**హిందూపురం మే 26 సూర్య న్యూస్:** ప్రభుత్వ సంక్షేమ పథకాల నగదు బదిలీ కోసం ఖాతాదారులు ఆధార్ తో బ్యాంకు ఖాతాలను అనుసంధానం చేసుకోవాలని ఈ మేరకు



ప్రభుత్వం ఏపీ తపాల శాఖకు లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేసినట్లు హిందూపురం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ యు. విజయ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రతిష్టాత్మకంగా అమలు చేసి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలకు నగదును నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాకు జమ చేయడానికి వారి ఖాతాను ఎన్ పి సి ఐ విధానం కింద ఆధార్ తో అనుసంధానం చేసుకోవాల్సి ఉంటుందన్నారు రాష్ట్రంలో సుమారు 51 లక్షల మంది ఖాతాలో సీడింగ్ లేని కారణంగా తమ శాఖ ఆధ్వర్యంలో గత ఏడాది స్పెషల్ డ్రైవ్ నిర్వహించారన్నారు తపాల శాఖ సచివాలయ సిబ్బంది, రాష్ట్ర ప్రభుత్వం అధికారుల సమన్వయంతో జూన్ 5లోగా ఆధార్ సేడింగ్ తో పాటు ఎన్ పి సి ఐ లింకేజ్ ఖాతాలను తెరవడంతో పాటు ఖాతా లేని వారికి నూతన పోస్టల్ బ్యాంకింగ్ ఖాతాలు తెరవన్నట్లు పోస్టల్ సూపరింటెండెంట్ యు విజయ కుమార్ తెలిపారు ఇలా ఆధార్ సేవింగ్ చేసి పోస్టల్ సేవింగ్ ఖాతాల పథకాల నగదు ఏ పోస్ట్ ఆఫీస్ లో తీసుకువచ్చన్నారు, వీటితోపాటు ఎన్ ఈ ఎఫ్ టి, ఫోన్ పే, గూగుల్ పే తదితర లింకేజీ చేసుకొనే సదుపాయం వర్తిస్తుందని ఈ అవకాశాన్ని లబ్ధిదారులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# చేయి చేయి కలిపి క్రైస్తవ హక్కుల పరిరక్షణకై శ్రమిద్దాం

**పులివెందుల టౌన్ మే 24సూర్య న్యూస్:** చేయి చేయి కలిపి ముందుకు సాగుతూ క్రైస్తవ హక్కుల పరిరక్షణకై శ్రమిద్దామని అలియన్స్ ఫర్ పాస్టర్స్ డెవలప్మెంట్ (ఏ.పి.డి)



మరియు క్రైస్తవ హక్కుల పరిరక్షణ దళం (సి.ఆర్.పి ఫోర్స్) పిలుపుని చ్చారు. సోమవారం పులివెందుల పట్టణంలోని స్థానిక చెన్నారెడ్డి కాలనీలో గల యేసుక్రీస్తు ప్రార్థన మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మనలో మనకు ఐక్యత లోపించడం వలనే క్రైస్తవుల పై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని నేను నా కుటుంబం అనుకోకుండా ప్రతి ఒక్కరూ క్రైస్తవ సమాజం కొరకు పోరాడి మన హక్కులను మనం సాధించుకోవాలని అందుకోసం చేయి చేయి కలిపి ముందుకు సాగుతూ క్రైస్తవ హక్కుల పరిరక్షణకై శ్రమిద్దామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు కోలా ప్రసాద్, అలియన్స్ ఫర్ పాస్టర్స్ డెవలప్మెంట్ అధ్యక్షులు ఆర్. ప్రశాంత్, బి.ఉదయ్ కిరణ్ వైస్ ప్రెసిడెంట్, జే.కృపరాజు ట్రెజరర్, ఓ.దేవరాజు సెక్రటరీ, ఎం.క్రాంతి రాజు జాయింట్ సెక్రెటరీ, క్రైస్తవ హక్కుల పరిరక్షణ దళం ఫౌండర్ మరియు ప్రెసిడెంట్ జి.పాల్ ప్రసాద్, ఎం.లాజరస్ నేషనల్ సెక్రటరీ, ఆనంద్ బాబు నేషనల్ ఎగ్జిక్యూటివ్, యస్.అబ్నేర్ రాజు కడప జిల్లా సెక్రటరీ, టి.విజయ్ కాంత్ పులివెందుల నాయకులు పాల్గొన్నారు.

# టీమ్ నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ చేయూత

**ఆత్రేయపురం మే 25సూర్య న్యూస్:** నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు హాస్పటల్లో చికిత్స పొందుతున్న లోవరాజుకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఇటీవల



రావులపాలెం గ్రామనికి చెందిన విలేకరి ఆకుల లోవ రాజు బైక్ ప్రమాదం లో తీవ్ర గాయాలపాలయ్యారు, వీరి ఆర్థిక పరిస్థితి బాగాలేదు,ఈ విషయం తెలుసుకున్న టీమ్ నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ఆకుల లోవ రాజు కి వైద్య ఖర్చుల కీ ఆర్థికంగా చేయూతనిచ్చారు.యాక్సిడెంట్ గురి అయ్యి అమలాపురం కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. తెలిసి తక్షణ ఆపదర్మ సహాయం గా 10,000 ఫోన్ పే రూపం లో అందించి, ఈ రోజు టీమ్ నేను సైతం వ్యవస్థాపక అధ్యక్షులు అంబటి కిషోర్ అమలాపురం కిమ్స్ హాస్పిటల్ కీ వెళ్లి వారి తల్లి కి 42500రూపాయలు అందించి,ఆకుల లోవ రాజు ఆరోగ్యం పరిస్థితి తెలుసుకొని ఆర్థిక భరోసా ఇచ్చి మాట్లాడి ధైర్యాన్ని కల్పించారు. ఈ సేవా కార్యక్రమం లో టీమ్ నేను సైతం ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# హత్య రాజకీయాలకు స్వస్తి పలికి, అభివృద్ధి వైపు అడుగులు

### హత్య రాజకీయాలు ప్రోత్సహిస్తున్నవారు మానుకోవాలి

### ఫ్యాక్షనిజంలో తండ్రిని కోల్పోయి ఎన్నో ఇబ్బందులు పడ్డ...మాజీ యాడ్ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు

**పల్నాడు /మాచర్ల మే 26 సూర్య న్యూస్ :** వెనుకబడిన పలనాడు ప్రాంతంలో ఇకనైనా హత్య రాజకీయాలకు స్వస్తి పలికి, అభివృద్ధి వైపు అడుగులు వేసేందుకు అందరు సహకరించాలని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు కోరారు.సోమవారం ఆయన మాచర్ల పట్టణంలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హత్య రాజకీయాల వలన అభివృద్ధి కుంటు పడటంతో పాటు, అనేక కుటుంబాలు రోడ్డును పడతాయి, అన్న విషయం ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. గుండ్లపాడులో జరిగిన జంట హత్యలు బాధాకరమని, హత్య చేసిన వారితోపాటు హత్య కాబడిన కుటుంబాల పరిస్థితి ఏమిటన్న విషయం ఒక క్షణం ఆలోచిస్తే జరిగిన నష్టం అర్థమవుతుందన్నారు.క్షణికావేశంతో చేస్తున్న హత్యలు ఎన్నో కుటుంబాలను రోడ్డుపాలు చేస్తున్న విషయం ఇకనైనా తెలుసుకోవాలని, హితవు పలికారు. ఆధిపత్యం కోసం, మరియు నాయకుల మెప్పుకోసం ఒకరినొకరు హత్యలు చేసుకుంటూ పోతే నష్టపోయేది మీ కుటుంబాలే, ఎటువంటి సమస్యలు ఉన్న కూర్చుని మాట్లాడుకుంటే పరిష్కారం అవుతాయని, ప్రతి ఒక్కరు గమనించాలన్నారు.అభివృద్ధిలో వెనుకబడిన మన మాచర్ల ప్రాంతాన్ని మన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఈ హత్యాకాండ వల్లన కుంటుపరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఎక్కడ లేని విధంగా మాచర్ల ప్రాంతంలోనే ఈ హత్య రాజకీయాలు జరుగుతుండడం ఆందోళనకరమని పేర్కొన్నారు.ఇప్పటికైనా హత్య రాజకీయాలు ప్రోత్సహిస్తున్న వారు మానుకోవాలని కోరారు. హత్య రాజకీయాలు మానుకొని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి చేస్తున్న



అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలనికోరారు.పల్లెల్లో రక్తశిక్తం కావడం వలన భయాందోళనలో ప్రజలు ఉండడంతో పాటు అభివృద్ధి పనులు జరగవని, వెనుకబడిన మాచర్ల ప్రాంతంలో విద్యాపరంగా గణనీయ మార్పులు వచ్చి, పిల్లలు మంచి మంచి ఉద్యోగాలలో స్థిరపడుతున్న విషయం పెద్దలు గుర్తించాలని కోరారు. పిల్లల్ని ప్రయోజకులుగా తీర్చిదిద్దు కుంటే ఆ కుటుంబాలు ఎంతో అభివృద్ధి సాగిస్తాయని అన్నారు.ఒకరినొకరు చంపుకుంటూ పోతే కుటుంబంలోని మహిళలు వారి పిల్లలు అనాధలుగా మారతారని ఆందోళన వ్యక్తం చేశారు.చిన్న చిన్న గొడవలను పెద్దవిగా చేసుకుంటూ వాటిని హత్యల వరకు తీసుకువెళ్లడం మంచి పద్ధతి కాదని, ఇకనైనా పల్నాడు ప్రాంతంలో అభివృద్ధి వైపు అడుగులు ఉండాలే కాని, హత్య రాజకీయాలు ఉండకూడదని కోరారు.ఈ ఫ్యాక్షనిజంలో నా తండ్రిని కోల్పోయి ఎన్ని ఇబ్బందులు పడ్డానో నాకు తెలుసునని యాగంటి ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ పెద్ద దూరమైతే ఆయన మీద ఆధారపడిన వంటి భార్యాబిడ్డలు మరియు అతని వృద్ధులైన తల్లిదండ్రులు పడే భాద ఆవేదన మాటలో చెప్పలేమని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో రాజీ పడేందుకు అవకాశం లేకపోతే పై స్థాయిలో పెద్దలు చాలామంది ఉంటారని, ఫ్యాక్షనిజం జోలికి వెళ్లి హత్య రాజకీయాలు చేసుకుంటే పోలీస్ స్టేషన్లో కోర్టులు చుట్టూ తిరిగి సమయంతో పాటు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. అందరూ కలిసికట్టుగా గ్రామ అభివృద్ధిలో పోటీ పడలేకనే రాజకీయంగా ఒకరిపై ఒకరు ఆధిపత్యం కోసం హత్య రాజకీయాలు చేసుకోవడం ఇకనైనా మానుకోవాలని సూచించారు.ఇకనైనా కక్ష కార్పన్యాలు వదిలి గ్రామాభివృద్ధిలో ఒకరికి ఒకరు పోటీపడాలి.రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం చేసి, మిగతా సమయం అంతా గ్రామ అభివృద్ధిలో అందరూ కలిసికట్టుగా ముందుకు అడుగులు వేయాలని, గ్రామ అభివృద్ధితో పాటుగానే ప్రతి ఒక్కరూ ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు దృష్టి సారించాలని, పల్లెలు దేశానికి పట్టుకొమ్మలని మహాత్మా గాంధీ అన్న నినాదాన్ని ఆదర్శంగా తీసుకొని ఇకనుంచి అందరూ పల్లెల్లో ప్రశాంతత నెలకొనేలా కృషి చేయాలన్నారు. పదవులు, రాజకీయాలు శాశ్వతం కాదు స్నేహాలు, బంధుత్వాలే శాశ్వతం అని ఆయన వెల్లడించారు.

# మీసల్స్ రూబెల్లా టీకా వారోత్సవాలు

**26 నుండి 31వరకు**



**చౌడేపల్లి మే 26 సూర్య న్యూస్ :** మండలంలోని చారాల సచివాలయ పరధిలో జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారి డా పవన్ కుమార్ టీకాల కార్యక్రమం లో పాల్గొని సమావేశం నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరం లోపల మీసల్స్ రూబెల్లా వ్యాధులను నిర్మూలించాలని ఆదేశాలు జారీ చేసింది. అందులో భాగంగా ప్రత్యేక డ్రైవ్,ఇప్పటికే పోలియో మరియు ధనుర్వాతం జబ్బుల నిర్మూలన ఒక బిడ్డ కు ఉచిత టీకాలకు 40 వేల రూపాయలు ఖర్చు చేస్తోంది.అన్ని సచివాలయాల్లో కార్యక్రమం వలస వచ్చిన పిల్లలకు కూడా టీకాలు వేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ వారోత్సవాలు 26 మే నుండి 31 మే వరకు ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఏయన్.యం ఉష,ఆశా కార్యకర్తలు పాల్గొన్నవారు.

# వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన... ఎమ్మెల్యే కోరం కనకయ్య

**మహబూబాబాద్ మే 26 సూర్య న్యూస్:** బయ్యారం మండలం గంధంపల్లి-కొత్తపేట గ్రామంలో సమ్మక్క-సారలమ్మ గుడి ప్రాంగణంలో ఆదివారం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సతీసమేతంగా హాజరై నూతన వాటర్ ప్లాంట్ ను





ప్రారంభించారు.అనంతరం గుడి పూజారి ఇమ్మడి సురేష్ స్వామి ద్వారా ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య-లక్ష్మీ దంపతులకు నూతన పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం సింగారం-2 కాలనీలో జరుగుతున్న గ్రామ దేవత సవర్ లచ్చమ్మ పండుగకు హాజరై దేవతను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ను, బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ని శాలువా తో ఘనంగా సన్మానించారు.వారితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ జూలకంటి సీతారాంరెడ్డి, చెరుకుపల్లి నాగమణి నరసయ్య, వేల్పుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గోపాల్, మాజీ వార్డు మెంబర్ చల్లా సురేష్,కారుబోతుల రామ్మూర్తి, కొలిపాక రవి, బానోతు రాజు, ఉదయ్, భద్రయ్య ధనసరి, పసుపులేటి సతీష్, ఉన్నా రామయ్య, నిమ్మగడ్డ శివ, సతీష్, పుల్లూరి బాలరాజు, మాతంగి ఉపేందర్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో

# జైపూర్ లెగ్స్ పంపిణీ

**కొవ్వూరు /తాళ్ళపూడి మే 26 సూర్య న్యూస్ :** దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో ఉభయగోదావరి జిల్లాలకు చెందిన, మరియు ఆయా ప్రాంతాలకు చెందిన 25 మంది



దివ్యాంగులకు జైపూర్ లెగ్స్ కాలిపర్స్ విజయవాడలోని సుదీక్షన్ ఫౌండేషన్ సహకారంతో ఉచితంగా ఇప్పించడం జరిగింది. ప్రయాణ ఖర్చులు నిమిత్తం స్పాన్సర్ చేసిన వారు దివ్యాంగులు ప్రయాణ నిమిత్తం బస్సు ని ఏర్పాటు చేసిన దాతలు రాజమండ్రి ఆర్ఎస్ న్యూరో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఆర్ఎస్ స్వేచ్ఛ సొసైటీ వారు, మరియు టిఫిన్లు భోజనాలు మొదలగు ఖర్చుల నిమిత్తం తాళ్లపూడి మంగన్న సర్జికల్ అండ్ మెటర్నటీ నర్సింగ్ హోమ్ డాక్టర్ మూర్తి 7 వేల రూపాయలు, టీచర్ మోహన్ 1000 రూపాయలు, సొలస ఉమా 500 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ప్రతినిధులు ప్రత్తిపాటి నాగరాజు, కిట్టు లు మాట్లాడుతూ ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేశారు.కృత్రిమ అవయవాలు కావలసినవారికి ఉచితముగా అందిస్తామని 9391089381 ఫోన్ నెంబర్ ని సంప్రదించమని తెలియజేశారు.

# యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం:తహసీల్దార్

**హిందూపురం మే 26సూర్య న్యూస్ :** యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం అని తహసీల్దార్ సౌజన్య లక్ష్మి పేర్కొన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవమ్ లొ బాగంగా





సోమవారం లేపాక్షి నంది అవర్ణంలొ యోగా మాస్టర్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో యోగా మాసదినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లొప్రతి ఒక్కరు పని ఒత్తడి తో బాధపడుచున్నారు.అలాంటి వారు యోగా సాధన ను అలవర్చు కొని సంపూర్ణ ఆరోగ్యం సాదించాలి అన్నారు.సచివాల యం, వెలుగు, తదితర శాఖ ల చెందిన ప్రతి ఒక్కరూ విరివిగా పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలి అన్నారు. కార్యక్రమం అనంతరం యోగా సాధకులు లేపాక్షి పురావిధుల గుండా ర్యాలీనిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లొ డిప్యూటీ తహసీల్దార్ కుమార్ రెడ్డి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యువచా ర్య గోవిందారెడ్డి, వట్టేన్న, దాదాపు 50మంది యోగా సాధకులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌తో కలిసి...

# ప్రజా పరిష్కార వేదికలో పాల్గొన్న ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి







**తాడిపత్రి మే 25 సూర్య న్యూస్ :** జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో తాడిపత్రి మున్సిపల్ ఆఫీస్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక సోమవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తో కలిసి తాడిపత్రి శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యల పై 200 పైగా అర్జీలను స్వీకరించారు.ప్రధానంగా రెవెన్యూ సమస్యలపై ఎక్కువ అర్జీలు వచ్చాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక గ్రామాలలో నీటి సమస్యలు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాము.గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన తప్పిదాల వల్ల జరిగిన రీసర్వేల కారణంగా గ్రామాల్లో నష్టపోయిన అనేక మంది రైతులు అర్జీల రూపంలో వారి సమస్యలను తెలిపారు. ప్రజా సమస్య పరిష్కార వేదికలో ప్రజలు అందించిన అర్జీలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు మున్సిపల్ అధికారులు మండల నాయకులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# మినీ మహానాడు విజయవంతం చేయండి

**-మాజీ వైస్ ఎంపీపీ జి సి ఆర్**

**రైల్వే కోడూరు మే 26 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన మినీ మహానాడు కార్యక్రమాన్ని



విజయవంతం చేయాలని ఓబులవారి పల్లి మాజీ ఎంపీపీ గూని పాటి చెన్నా రాయుడు పిలుపునిచ్చారు 27వ తేదీ కడపలో జరగబోయే మినీ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని ఓబులవారిపల్లి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ గూనిపాటి చెన్నరాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా గోనిపాటి రాయుడు మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటివని వృద్ధాప్యంలోనూ రాష్ట్ర సంక్షేమఅభివృద్ధి కోసం పాటుబడే ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అన్నారు మినీ మహానాడు కార్యక్రమానికి రవాణా సౌకర్యం కల్పించడం జరుగుతుందని మంగంపేట నుండి వాహనాల సౌకర్యం కల్పించడం జరుగుతుందని ఆసక్తి గల వారు నేరుగాతమను సంప్రదించవచ్చునన్నారు.

### నాణ్యమైన విత్తనాలు, ఎరువులు 90 శాతం సబ్సిడీతో

# రైతాంగానికి సరఫరా చేయాలి

**దేవనకొండ మే26సూర్య న్యూస్:** నాణ్యమైన విత్తనాలు ఎరువులు 90 శాతం సబ్సిడీతో రైతాంగానికి పంపిణీ చేయాలని ఏపీ రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు వై.



కండప్ప, సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు లు డిమాండ్ చేశారు. సోమవారం సి.పి.ఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి కార్యాలయం ముందు రైతులతో కలిసి అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నప్పటికీ ఇప్పటివరకు విత్తనాలు, ఎరువులు రైతులకు పంపిణీ కోసం సిద్ధం చేసిన దాఖలాలు కనిపించడం లేదన్నారు. రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు పంట పెట్టుబడి సహాయం కింద ?20,000 రూపాయలు రైతుల ఖాతాలకు జమ చేయాలన్నారు. అలాగే మండలంలో నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మే దుకాణాలపై అధికారులు ముందస్తు చర్యలు తీసుకుని అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సబ్సిడీ ఎరువులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, రైతు సంఘం నాయకులు ప్రసాద్, శేఖర్, కృష్ణ, రఫీ, అనుమప్ప, దుబ్బన్న,రవి, నల్లారెడ్డి,మద్దిలేటి,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### పేద ప్రజలకు భోజనం పంపిణీ చేయడం

# దైవ సేవగా భావిస్తున్నాం

**: రజనీ ట్రస్ట్, రక్త బంధం ట్రస్ట్**

**ధర్మవరం మే 26 సూర్య న్యూస్:** పేద ప్రజలకు భోజనం పంపిణీ చేయడం దైవ సేవగా భావిస్తున్నామని రజనీ ట్రస్ట్, రక్షాబంధన్ ట్రస్ట్ కన్నా వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా



పట్టణంలోని పలుచోట్ల 80 మంది పేద ప్రజలకు, అనాధలకు, ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు భోజనపు ప్యాకెట్లను, వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 57 రోజులుగా ఈ అన్నదాన సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సేవాదాతగా శ్రీలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. మానవసేవయే మాధవసేవ అన్న స్ఫూర్తితో తాము ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని వారు స్పష్టం చేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాలకు ఎవరైనా ఆసక్తి గలవారు ఉంటే సెల్ నెంబర్ 9731135903 కు గాని 9391553146 కు గాని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కేతాలోకేష్, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### డివిజన్ ప్రజల సమస్యలను పరిష్కరించుట...

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక లక్ష్యం.. ఆర్డీవో మహేష్

**ధర్మవరం మే 26 సూర్య న్యూస్** మండల పరిధిలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ, చెన్నై కొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి మండలాల ప్రజల సమస్యలను



పరిష్కరించుటయే ప్రజా సమస్యల పరిష్కార వేదిక యొక్క ముఖ్య లక్ష్యము అని ఆర్డిఓ మహేష్ తెలిపారు. అనంతరం ఆర్డీవో మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఫిర్యాదులోని సమస్యను బట్టి పరిష్కరించే విధంగా సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించడం జరుగుతోందని తెలిపారు. ఏడు మండలాలలో రైతులకు, ప్రజలకు దీర్ఘకాలిక సమస్యలు ఉన్న ఎడల, వాటిని వీలైనంత త్వరలో విచారణ చేపట్టి పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతోందని తెలిపారు. అనంతరం ప్రజల ద్వారా వచ్చిన దరఖాస్తులను తెలుపుతూ బత్తలపల్లి, చెన్నై కొత్తపల్లి, రామగిరి మండలాల నుంచి ఎటువంటి దరఖాస్తులు రాలేదని, ధర్మవరం నుండి 4, కనగానపల్లి నుండి 01, ముదిగుబ్బ నుండి 2, తాడిమర్రి నుండి 01 వెరసి మొత్తం ఎనిమిది దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. ఈ దరఖాస్తులు ద్వారా వచ్చిన సమస్యలను విచారణ చేపట్టి, సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కానీ ప్రతి సోమవారం ప్రజలు ఇచ్చే సమస్యలను పలుమార్లు ఇవ్వడం సమంజసం కాదని, సమస్య పరిష్కారం కానీ ఎడల తిరిగి ఆ మండల అధికారికి గాని, నాకు గాని తెలపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో. ఖథీజూన్ కుబ్రా, వివిధ ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

## ఐగాట్ కోర్సులను పూర్తి చేయండి:జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల మే 26 సూర్య న్యూస్:** ముందస్తు నైరుతి రుతుపవనాల ప్రభావంతో అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం అధిక వర్షాలు, ఐగాట్ కోర్సు పూర్తి పై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఇందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్ తీగలు జారిపోవడం, మట్టి మిద్దెలు కూలిపోవడం వల్ల ప్రాణా నష్టం సంభవించే అవకాశం ఉందని సంబంధిత అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టి ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు



తీసుకోవాలని వైద్య అధికారులను కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో చెత్తాచెదారం ఎక్కడికక్కడ పేరుకుపోయి అపరిశుభ్రంగా ఉన్నాయని పరిశుభ్రం చేసేందుకు ఈఓఆర్డిలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు, పారిశుధ్య సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహిస్తామని సిబ్బంది అందరూ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఈఓ, డిపిఓ, డీఎల్డిఓలను కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐగాట్ కర్మయోగి యాప్ లో అందిస్తున్న వివిధ కోర్సుల ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ మిషన్ కర్మయోగి ద్వారా ప్రభుత్వ సిబ్బంది సామర్థ్యాలను పెంపొందించడం, నైపుణ్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా రూపొందించడం జరిగిందన్నారు. ఈ యాప్ లో చాలా రకాల కోర్సులను అందించడం జరుగుతోందని అందులో 3 తప్పనిసరి కోర్సులను ప్రభుత్వ ఉద్యోగులు ఉత్తీర్ణత సాధించాలని తద్వారా సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.

### భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, ప్రజలు

# అప్రమత్తంగా ఉండండి

**జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**



**కర్నూలు మే 26 సూర్య న్యూస్:** వాతావరణ శాఖ సూచనల ప్రకారం నైరుతి రుతుపవనాలు ప్రవేశించిన సందర్భంగా రాగల నాలుగు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా వ్యవసాయ, ఉద్యానవన, నీటిపారుదల శాఖల అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తెలియజేస్తూ నష్టం కలగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాల వద్ద నిలిచి ఉండరాదని కలెక్టర్ ప్రజలకు సూచించారు. అలాగే నీటి ఉధృతి ఎక్కువగా ఉన్న చోట వాగులు, ఏరులు దాటరాదని కలెక్టర్ సూచించారు.

### గోదావరిలో స్నానానికి వెళ్లి...

# 8 మంది యువకులు గల్లంతు

**కోనసీమ బ్యూరో మే 25 సూర్య న్యూస్:** అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కమిని లంక సమీపంలో గోదావరిలో స్నానానికి దిగి ఎనిమిది మంది



యువకులు గల్లంతయ్యారు. కె.గంగవరం మండలం శేరుల్లంక గ్రామంలో ఓ శుభకార్యానికి వచ్చిన కాకినాడ, రామచంద్రపురం, మండపేట గ్రామాలనుంచి నుంచి వచ్చిన పలు కుటుంబాలవారు. సమీపంలో గోదావరి లో స్నానానికి దిగిన 11మంది యువకులు.. వీరిలో ఎనిమిది మంది గల్లంతయ్యారు. వీరిలో కాకినాడ కు చెందిన నలుగురు క్రాంతి(20),పాల్ (18), సాయి (18) సతీష్ (19)ఐ.పోలవరం మండలం ఎర్రగరువు కు చెందిన మహేష్, రాజేష్ (13), మండపేట కు చెందిన రోహిత్,శేరుల్లంక కు చెందిన మహేష్ లు గోదావరిలో మునిగిపోయినట్లు తెలుస్తుంది. పోలీసులు సంఘటన స్థలం చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. రోధిస్తున్న వారి కుటుంబ సభ్యులను చూసి పలువురికి కంటతడి పెట్టించాయి.

## చిప్పగిరి కేజీబీవీ పాఠశాలలో సీట్లు ఫుల్

**ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపు నందు 17 సీట్లు ఖాళీ**

**కేజీబీవీ పాఠశాల ఎస్ఓ సౌజన్య**



**చిప్పగిరి మే 26 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని కేజీబీవీ పాఠశాలలో 2025-26 సంవత్సరానికి గాను సీట్లు అన్ని పూర్తి అయ్యాయని పాఠశాల ఎస్ఓ సౌజన్య తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో 40 సీట్లు పూర్తయ్యాయన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ గ్రూపులో 17 సీట్లు ఖాళీ ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినిలు ఎంపీసీ గ్రూప్ నకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

### కడప మహానాడుకు కొత్తపేట నియోజకవర్గం

# తెలుగుదేశం నాయకులు

**రావులపాలెం మే 25 సూర్య న్యూస్:** కొత్తపేట నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా మహానాడుకు తరలి వెళ్లారు. కడపలో మూడు రోజుల పాటు జరుగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడుకు ఎమ్మెల్యే



బండారు సత్యానందరావు రావులపాలెం క్యాంప్ కార్యాలయం వద్ద మహానాడుకు వెళ్లే కార్యకర్తల వాహనాలకు తెలుగుదేశం పార్టీ జెండా ఊపగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు. ఈ మహానాడు కార్యక్రమానికి రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శిఆకుల రామకృష్ణ తన పార్టీ శ్రేణులతో కలసి వెళ్లారు.

# టీడీపికి యువశక్తి కావాలి

**వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేష్ ను నియమించాలి**

**44వ మహానాడులో బాబును కోరుతాం -ప్రభుత్వ విప్ జీవి.ఆంజనేయులు**

**పులివెందుల టౌన్ మే 26 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీకి యువశక్తి అవసరమనీ, తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేష్ ని ఎన్నుకుంటే చంద్రబాబు విజన్ 2047 పూర్తవుతుందని ప్రజలు కోరు



కుంటున్నారని వినుకొండ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జీవి ఆంజనేయులు అన్నారు. సోమవారం పులివెందుల టీడీపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వినుకొండ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ జీవి ఆంజనే యులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విజన్ 2047 పూర్తి అవ్వాలంటే తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నారా లోకేష్ ను ఈ మహానాడులో ఎన్నుకుంటే బాగుంటుందని ప్రజల అభిప్రాయమని ఈ విషయాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ మహానాడు మళ్లీ 40సంవత్సరాల యువశక్తితో కలిసి మహాశక్తిగా టీడీపి ఎదుగుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీకి పులివెందుల నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, పులివెందుల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసేలా ఈ మహానాడు కార్యకర్తలకు ఉత్తేజాన్ని నింపుతుందని అన్నారు. బలంపూర్ ప్రాజెక్ట్ నుంచి నీళ్లు వెళ్లడం ఒకింత బాధగా ఉన్నప్పటికీ బహులార్థ ప్రయోజనాల దృష్ట్యా మాకు సంతోషంగా ఉందని అన్నారు. బల్లాపూర్ ప్రాజెక్టు పూర్తి చేసే పులివెందులకు నీళ్లు అందిస్తామని గోదావరి బనకచర్ల ప్రాజెక్టు తో రాయలసీమను రతనాలసీమగా మారుస్తామని పులివెందుల నియోజకవర్గం లో హార్టికల్చర్ దేశానికి ఆదర్శంగా తీసుకునే విధంగా పంటలు పండించేలా ఇక్కడ పంటలను ప్రోత్సహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ కురుప్పాం ఎమ్మెల్యే రాజేశ్వరి, పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి పాల్గొన్నారు.

## జూన్ 2న ఎస్సి కమిషన్ చైర్మన్ గా జవహర్ బాధ్యతలు

**కొవ్వూరు మే 26 సూర్య న్యూస్ :** నియోజకవర్గ మాజీ మంత్రి కేఎస్ జవహర్ ఎస్సీ కమిషన్ చైర్మన్గా నియమితులయ్యారు ఈ సందర్భ ముగా జూన్ 2వ తేదీన ఉదయం 10 గంటలకు, విజయవాడలోని ఎస్సీ కమిషన్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించను న్నారు అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన పాల్గొననున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు.



# చేయి చేయి కలిపి క్రైస్తవ హక్కుల పరిరక్షణకై శ్రమిద్దాం

**పులివెందుల టౌన్ మే 26 సూర్య న్యూస్:** చేయి చేయి కలిపి ముందుకు సాగుతూ క్రైస్తవ హక్కుల పరిరక్షణకై శ్రమిద్దామని అలియన్స్ ఫర్ పాస్టర్స్ డెవలప్మెంట్ (ఏ.పి.డి) మరియు క్రైస్తవ హక్కుల పరిరక్షణ దళం (సి.ఆర్.పి ఫోర్స్) పిలుపునిచ్చారు. సోమవారం పులివెందుల పట్టణంలోని స్థానిక చెన్నారెడ్డి కాలనీలో గల యేసుక్రీస్తు ప్రార్థన మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మనలో మనకు ఐక్యత లోపించడం వలనే క్రైస్తవుల పై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని నేను నా కుటుంబం అనుకోకుండా ప్రతి ఒక్కరూ క్రైస్తవ సమాజం కొరకు పోరాడి మన హక్కులను మనం సాధించుకోవాలని అందుకోసం చేయి చేయి కలిపి ముందుకు సాగుతూ క్రైస్తవ హక్కుల పరిరక్షణకై శ్రమిద్దామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో



ముఖ్యఅతిథిగా దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు కోలా ప్రసాద్, అలియన్స్ ఫర్ పాస్టర్స్ డెవలప్మెంట్ అధ్యక్షులు ఆర్. ప్రశాంత్, బి.ఉదయ్ కిరణ్ వైస్ ప్రెసిడెంట్, జే.కృపరాజు ట్రెజరర్, ఓ.దేవరాజు సెక్రటరీ, ఎం.క్రాంతి రాజు జాయింట్ సెక్రెటరీ, క్రైస్తవ హక్కు ల పరిరక్షణ దళం ఫౌండర్ మరియు ప్రెసిడెంట్ జి.పాల్ ప్రసాద్, ఎం.లాజరస్ నేషనల్ సెక్రటరీ, ఆనంద్ బాబు నేషనల్ ఎగ్జిక్యూటివ్, యస్.అబ్నేర్ రాజు కడప జిల్లా సెక్ర టరీ, టి.విజయ్ కాంత్ పులివెందుల నాయకులు పాల్గొన్నారు.

## ఇంటింటికి రేషన్ పథకం
# కొనసాగించాలి

**కోనసీమ కలెక్టర్ కు వినతి పత్రం**

**ఎండియు వెహికల్ ఆపరేటర్స్ హెల్పర్స్ మద్దతుగా వైఎస్ఆర్ పార్టీ నాయకులు**

**కోనసీమ /అమలాపురం మే 26 సూర్య న్యూస్:** ఎండియు వెహికల్ ఆపరేటర్స్ హెల్పర్స్ అందరూ కలిసి అమలాపురం కలెక్టరేట్ వద్ద సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.










ఈ కార్యక్రమంలో వారికి మద్దతుగా, అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు ,జక్కంపూడి విజయలక్ష్మి , జడ్పీ చైర్మన్ విపత్తి వేణుగోపాలరావు , ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ , బొమ్మి ఇశ్రాయేల్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడారు.వై.యస్.జగన్ మీద అక్కసుతో ప్రజల మీద కక్ష సాధిస్తున్న కూటమి ప్రభుత్వం అన్నారు.రాష్ట్రంలో సుమారు 9,600 మంది ఉపాధి కొంపలు కూల్చేసి చంద్రబాబు కుప్పంలో కొత్తగా కట్టుకున్న కొంపలో ప్రశాంతంగా ఎలా ఉండగలుగుతున్నారని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఇంటింటికి రేషన్" పథకాన్ని ఇప్పటి కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. ఇంటింటికి రేషన్ పథకం నిర్వీర్యం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 9600 కుటుంబాలు రోడ్డున పడ్డాయి. రోడ్డును పడ్డ కుటుంబాలకు మద్దతుగా వారి సమస్యల పరిష్కారం కొరకు జిల్లా జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమంలో, ప్రతి ఒక్కరు వైయస్సార్ పార్టీ నుండి మద్దతు పలుకుతున్నామంటూ, మాజీ ఎమ్మెల్యే చర్ల జగ్గారెడ్డి అన్నారు. తక్షణం తిరిగి ఇంటింటికి రేక్షన్ విధానాన్ని కొనసాగించాలని, లేకుంటే ప్రజలే బుద్ధి చెబుతారని పెసరించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పరిశీలకురాలు, పొన్నాడ వెంకట సతీష్ కుమార్ , గన్నవరపు శ్రీనివాసరావు , పాముల రాజేశ్వరి దేవి , గొల్లపల్లి డేవిడ్ రాజు , మార్గాన గంగాధర్,పితాని బాలకృష్ణ , చెల్లుబోయిన శ్రీను పాల్గొన్నారు. అనంతరం ఎండియు వెహికల్ ఆపరేటర్స్ తో కలిసి అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేసారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహానాడు కు భారీగా కార్యకర్తల తరలింపు

**టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, జ్యోతి దంపతులు**


**ఆలూరు (రూరల్) మే26 సూర్య న్యూస్:** ఈ నెల 27,28,29వతేదీల వరకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆద్వర్యంలో కడపలో జరగనున్న మహానాడు



కార్యక్రమానికి బారీ ఎత్తున 150 వాహనాల ద్వారా కార్యకర్తలను తరలిస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్,మహిళా నేత వైకుంఠం జ్యోతి దంపతులు సోమవారం తెలిపారు.ఇందు కోసం 6 మండలాల నుంచి ముఖ్య నేతలకు బాధ్యతలు అప్పగించామన్నారు.ప్రొద్దుటూరు లో కార్యకర్తలకు విడిది ఏర్పాటు చేశామన్నారు..ముఖ్య నేతలు ,వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు గ్రామాల నుంచి తరలి రావాలని వారు పిలుపునిచ్చారు.

## సమాజంలో కళాకారులను
# ప్రతిఒక్కరు గౌరవించాలి

**కిర్లంపూడి మే 27 సూర్య న్యూస్:** కళాకారులను ప్రతిఒక్కరు గౌరవించాలని మాజీమంత్రి రాష్ట్ర పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం, ప్రత్తిపాడు వైఎస్ఆర్సిపి



కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు.సోమవారం మండల కేంద్రమైన కిర్లంపూడిలో ఉత్తర కోస్తా జిల్లాల శ్రీ అన్నమయ్య కళాక్షేత్రం కమిటీ అధ్యక్షులు సానా నూకరాజు నాయుడుతో పాటు పలువురు జిల్లా కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభంతో పాటు ముద్రగడ గిరిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో కళాకారులు గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉండడమే కాకుండా ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనే కళాకారులను ప్రోత్సహించాలన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి కార్యక్రమాలను చేసే కళాకారులను గుర్తించి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని కోరారు.కలిసిన వారిలో ఉత్తర కోస్తా జిల్లాల అన్నమయ్య కళాక్షేత్రం అధ్యక్షులు సాన నూకరాజు నాయుడు, సమన్వయకర్త దిడ్డి సునీత,శివ దత్త ఆశ్రమం రాంబాబు,గొల్లపోలు దాట్ల గంగరాజు, జిల్లా కమిటీ సభ్యులు అప్పలనాయుడు,దాసరి సూర్యనారాయణరావు, అత్తి వీర వెంకట సుబ్బారావు,సిద్ధ రామచంద్ర రావు,బావిశెట్టి వెంకటేశ్వరరావు,ప్రత్తిపాడు మండల కన్వీనర్ కదారి శ్రీనివాసరావు,కప్పల సత్యనారాయణ, నరిసే నాగేశ్వరరావు, బావిశెట్టి వెంకట్రావు తదితరులు ఉన్నారు.

## ఏడు వారాల వెంకన్న దర్శించుకున్న అడిషనల్ ఎస్పీ



**ఆత్రేయపురం మే 26 సూర్య న్యూస్:** కోనసీమ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే రాజమహేంద్రవరం అడిషనల్ ఎస్పి చెంచు రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వెంకటేశ్వర స్వామి దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది స్వామి ప్రత్యేక దర్శనం కల్పించి అర్చక స్వాములతో ప్రత్యేక పూజలు చేయించి అనంతరం వెంకటేశ్వర స్వామి చిత్రపటం సత్కరించారు.

## పిజిఆర్ఎస్‌లో వచ్చిన దరఖాస్తులను....
# నిర్ణీత గడువులోగా పరిష్కారం చేయాలి

**ఒక్క అర్జీ కూడా గడువు దాటకూడదు**

**లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడకపోతే చర్యలు తప్పవు:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలుమే 26సూర్య న్యూస్:** పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కారం చేయాలని, ఒక్క అర్జీ కూడా పరిష్కారంలో గడువు దాటకూడదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కారం చేయాలని, బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకూడదని చెప్పినప్పటికీ కూడా సర్వే శాఖలో 2 ఫిర్యాదులు బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్ళాయని, సంబంధిత సర్వేయర్లను సస్పెండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జాయింట్ కలెక్టర్ కి సూచించారు.. అదే విధంగా ఏడి, సర్వే కి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ను ఆదేశించారు.పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని చెప్పినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, చూడకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.కృష్ణగిరి తహసిల్దార్ లాగిన్ లో 11 రోజుల నుండి ఒక అర్జీ, కర్నూలు అర్బన్ తహసిల్దార్ లాగిన్ లో 7 రోజుల నుండి 2 అర్జీలు, మండల సర్వేయర్ లాగిన్ లో 9 రోజుల నుండి ఒక అర్జీ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, కర్నూలు వద్ద ఒక అర్జీ 7 రోజుల నుండి, ఒక అర్జీ 8 రోజుల నుండి, రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ డిస్టిక్ కోఆర్డినేటర్ లాగిన్ లో 2 అర్జీలు 7 రోజుల నుండి, మున్సిపల్ కమిషనర్, ఎమ్మిగనూరు లాగిన్





లో ఒక అర్జీ 7 రోజుల నుండి, సాంఘిక సంక్షేమ శాఖ లాగిన్ లో ఒక అర్జీ 7 రోజుల నుండి, జియం పరిశ్రమల శాఖ వద్ద ఒక అర్జీ 7 రోజుల నుండి చూడకుండా ఉన్నాయన్నారు.. అధికారులు వారం రోజులు అర్జీలను చూడకుండా ఉంటే, వారికి మెమోలు జారీ చేయాలని, తదుపరి డిసిప్లనరీ యాక్షన్ తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓ ను ఆదేశించారు.. అర్జీలు చూడకుండా ఉన్న శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించి, తగిన చర్యలు తీసుకోకవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్క రించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 21, కర్నూలు ఆర్డీఓ వద్ద 8, పత్తికొండ ఆర్డీఓ వద్ద 8, కలెక్టరేట్ ఏఓ వద్ద 3, సర్వే ఏడి వద్ద 2, డి ఎం హెచ్ ఓ, వ్యవసాయ శాఖ, నగరపాలక సంస్థ, స్కిల్ డెవలప్మెంట్ అధికారి వద్ద 1 అర్జీ చొప్పున పెండింగ్ లో ఉన్నాయన్నారు.. సిఎంఓ గ్రీవెన్స్ లు పెండింగ్ ఉండకూడదని, ఎప్పటికపుడు పరిష్కారం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య మాట్లాడుతూ యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా మండలాలలో ట్రైనర్ల రిజిస్ట్రేషన్ల ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.. అదేవిధంగా జూన్ 21 వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సంబంధించి కార్యక్రమాల నిర్వహణకు వేదికలను గుర్తిం చాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అజయ్ కుమార్, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### దాడిలో గాయపడిన వారిని పరామర్శించిన...
## జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకంమధుసూదన్ రెడ్డి

**ధర్మవరం మే 26 సూర్య న్యూస్:** ఇటీవల మండల పరిధిలోని ఏలుకుంట్ల గ్రామానికి చెందిన బిజెపి నాయకులు లక్ష్మీనారాయణ శ్రీనివాసులు పై వైసీపీ గుండాల దాడిలో



గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఘర్షణలో గాయపడిన ఇరువురిని పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ విధమైన దాడులు ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని, మున్ముందు ఇలాంటివి జరగకుండా ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు. బిజెపి నాయకులపై దాడి చేయడం సిగ్గుచేటు అని, ఏదైనా ఉంటే చట్ట ప్రకారం చేసుకోవాలే గాని ఇలా దాడులు చేయడం సమంజసం కాదు అని చెప్పారు. దాడి చేసిన వైఎస్ఆర్సిపి నాయకులను సంబంధిత పోలీసులు వెంటనే అరెస్టు చేసి కేసు నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగ శిక్షణ కోసం రిజిస్టర్ చేసుకోండి

**ఆలూరు ఎంపిడిఓ మద్దిలేటి స్వామి**



**ఆలూరు (రూరల్) మే 26 సూర్య న్యూస్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు మం గళవారం నుంచి ఆలూరు పట్టణంలోని అంబేద్కర్ భవన్,సచివాలయంలో యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు ఎంపిడిఓ మద్దిలేటి స్వామి సోమవారం తెలిపారు. ఇందుకోసం ఉపాధ్యాయులు మధుసూదన్, ఆదిలక్ష్మి, అంబమ్మ లు యోగా శిక్షణను ఇస్తారన్నారు. ఉదయం గంటపాటు ఈ శిక్షణ ఉంటుందన్నారు.ఆసక్తి గల వారు ఆధార్ కార్డు తో వచ్చి తమ పేర్లు రిజిస్టర్ చేసుకోవాలన్నారు.ఇందుకోసం సచివాలయలో 75 మంది ఇప్పటికే రిజిస్టార్ చేసుకున్నారన్నారు. ఈ శిక్షణ ను సద్వినియోగించుకోవాలన్నారు.

## ప్రజలు సంతృప్తి చెందేలా
# అర్జీలను పరిష్కరించాలి

**: జిల్లా కలెక్టర్ ఆనంద్**

**ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 407 అర్జీలు**

**నెల్లూరు, మే 26 సూర్య న్యూస్** ప్రజలు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్వో ఉదయ భాస్కర్ రావు, డిపివో శ్రీధర్‌రెడ్డి, జడ్పీ సిఇవో విద్యారమ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. ప్రతి అర్జీని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దిష్ట గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపించాలని, పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు.



**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 407 అర్జీలు :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 407 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 133, మున్సిపల్‌శాఖకు సంబంధించి 17, సర్వేకు 46, పంచాయతీరాజ్‌శాఖకు 16, పోలీసుశాఖకు 52, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 31 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ కాని వారితో కలిసి...
# టిడిపి కన్వీనర్ పోస్ట్ అడగటం సమంజసమా...?

**పార్టీ విధానాలకు విరుద్ధంగా పనిచేసే వారిపై చర్యలు తీసుకోవాలి ...అధిష్టానాన్ని కోరిన మండల తెదేపా నాయకులు**

**హెూళగుంద మే 26 సూర్య న్యూస్:** తెదేపా పార్టీ విధానాలకు విరుద్ధంగా పనిచేసే నాయకులతో కలిసి పార్టీ కన్వీనర్ పోస్ట్ అడగటం సమంజసం కాదని, అలాంటి వారిపై అధిష్టానం చర్యలు తీసుకోవాలని తెదేపా నాయకులు కోరారు.ఇటీవల కొంతమంది తెదేపా నాయకులు మండల కన్వీనర్ పదవి ఆశిస్తున్నారు.కానీ వైసిపి,ఇతర పార్టీ నాయకులతో కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసుకుని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పదవి డిమాండ్ చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, సీనియర్ నాయకులు అబ్దుల్ సుభాన్, రైస్ మిల్ మురళి,జాకీర్,వీరన్న గౌడ్,బసవ,సిబిఎన్ ఆర్మీ మోయిన్,అబ్దుల్ రెహామాన్,సుబాన్,ముజీబ్ తదితరులు మండిపడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ అధిష్టానం నుంచి హెూలగుంద మండల కన్వీనర్ మార్పు గురించి ఎలాంటి సంకేతాలు రాక ముందే పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేలా వైసీపీ పార్టీ,ఇతర పార్టీల నాయకులతో సమావేశాలు ఏర్పాటు




చేయడం పార్టీ విరుద్ధ కార్యకలాపాలు కాదా అంటూ ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పదవులు అడిగే హక్కు ఉంది,అలాగే తెలుగుదేశం పార్టీ నియమ నిబంధనలు కూడా పాటించాల్సి ఉంటుంది.మన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి చర్చించి ఒక నిర్ణయానికి వచ్చిన తర్వాత పత్రికా ప్రకటనలు చేయాలి కానీ, తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను వదిలేసి తెలుగుదేశం పార్టీ ఓటమి కోసం పనిచేసిన పార్టీల నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేయడం పార్టీ నిబంధనలకు విరుద్ధంగా పనిచేయడం అని అన్నారు. తెలుగుదేశం పార్టీ నియమ నిబద్ధత గల పార్టీ అని, పార్టీ విధానాలకు విరుద్ధంగా పనిచేయడం పార్టీకి ద్రోహం చేసినట్టే అని ఎద్దేవ చేశారు. ఇలా పార్టీ విధానాలను అనుసరించకుండా పార్టీకి విరుద్ధంగా పనిచేసే వారిపై నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్, జిల్లా అధ్యక్షులు పార్టీపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బుడగజంగాల రామాంజనేయులు, ఆదోని ఖాజా హస్సైన్ ,తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### డ్వాక్రా మహిళలకు...

# అర కోటి టోకరా

**అధికారులకు ముందే తెలిసినా చర్యల్లో జాప్యం**

**బూర్గంపాడు మే 26 సూర్య న్యూస్ :** అధికారం మనదైతే..అడిగేటోడే లేకపోతే... దోపిడీకి అడ్డేముంటుంది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో ఐకేపీ



ఇదే జరిగింది. పది కాదు వంద కాదు ఏకంగా ఐకేపీ సెంటర్‌లో రూ.56 లక్షల స్కాం జరిగింది.వివరాల్లోకి వెళితే.. బూర్గంపాడులో ఐకేపీ సిబ్బంది అక్షరాలా అర కోటి రూపాయలకు పైగానే మహిళల సొమ్ము స్వాహా చేశారు. ఏడాది క్రితమే ఈ అక్రమాలు, అవకతవకలను గుర్తించిన అధికారులు కూడా చూసి చూడనట్లు ప్రవర్తిస్తున్నారు. బూర్గంపాడు మండలంలో ఇందిరా క్రాంతి పథం (ఐకేపీ)లో అవకతవకలు, అక్రమాలు వరుసగా బయటపడుతున్న తీరు నివ్వెరపోయేలా కలిగిస్తోంది. మండలంలోని 8 గ్రామ సమాఖ్యల్లో రూ.56లక్షల వరకు ఓ సీసీ పక్కదారి పట్టించినట్లుగా తెలుస్తోంది. ఏడాది క్రితం నుంచి ఆ సీసీ చేసిన అక్రమాల గురించి తెలుసుకున్న ఉన్నతాధికారులు కూడా కనీస చర్యలు తీసుకున్న దాఖలాలే లేకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ సీసీ పరిధిలోని 8 గ్రామ సమాఖ్యల్లో శ్రీ నిధి రుణాలను రికవరీ చేసే క్రమంలో సీసీ ఆ నిధులను పక్కదారి పట్టించి స్వాహా చేసినట్లుగా అర్థమవుతోంది. కాకపోతే ఈ అక్రమంలో అధికారుల పాత్ర కూడా ఉన్నట్లు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మండలంలో ఒక ప్రాంతాన్ని పర్యవేక్షణ చేస్తున్న సీసీ ఏకంగా రూ.56లక్షల దాకా స్వాహా చేస్తుంటే, ఆ రికవరీల గురించి బాధ్యత కలిగిన ఉన్నతాధికారులకు ఏ సమాచారమూ లేదంటే నమ్మశక్యంగా లేదని డ్వాక్రా మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారి పాత్ర కూడా కచ్చితంగా ఉండవచ్చనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. సీసీ అక్రమాల గురించి ఇటీవలే తెలిసిందంటున్న అధికారులు, గత మూడు రోజుల క్రితం అతనికి 'షోకాజు నోటీస్' జారీచేసినట్లు సమాచారం. ఆ నోటీసులో గ్రామ సమాఖ్యల వారీగా గుర్తించిన అక్రమాలను ప్రస్తావిస్తూ సీసీ నుంచి వివరణ కోరినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో ప్రధాన పాత్ర పోషించిన ఆ సీసీ దాదాపు మూడు నెలల నుంచి విధులకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతుండటం గమనార్హం. మండలంలోని ఒకటి, రెండు కాకుండా ఇన్ని గ్రామ సమాఖ్యల్లో ఆర్థిక అక్రమాలు జరగడం, ఆరంభంలోనే అధికారులు గుర్తించలేక పోవడం ఐకేపీలో పర్యవేక్షణ తీరు సిగ్గు చేటుగా ఉందని పలువురు ఈ వ్యవహారం వెనుక ఏదో మతలబు దాగి ఉందని అర్థమవుతోంది. ఆ గ్రామ సమాఖ్యల్లో లెక్కలు చూసే బుక్ కీపర్లు (వీఓఏల) పాత్ర కూడా ఈ వ్యవహారంలో ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ ఒక్కటే కాకుండా మండలంలో ప్రస్తుతం ప్రతి రోజు ఏదో ఒక గ్రూపులో అక్రమాలపై గొడవలు జరుగుతుండటం గమనార్హం. పొదుపు, రుణాలకు సంబంధించి కొట్లాది రూపాయల్లో లావాదేవీలు జరుగుతున్న ఐకేపీ మహిళా సంఘాల్లో కేవలం ఎనిమిదింట్లో బయటపడిన ఈ భారీ కుంభకోణాన్ని చూస్తుంటే మండల పరిధిలో ఇలాంటివి ఇంకా మరెన్ని బయటపడతాయోననే డ్వాక్రా మహిళలు భయాందోళన. చెందుతున్నారు.ఈ భారీ స్కాంపై బందోబస్తుగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవడంతోపాటు మండల పరిధిలోని అన్ని మహిళా సంఘాల్లోని పరిస్థితులను లోతుగా పరిశీలించి, లోపాలను ముందుగానే మేల్కొని డ్వాక్రా మహిళల పొదుపు సొమ్మును కాపాడాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉందని పలువురు ఆర్థిక వేత్తలు అభిప్రాయ పడుతున్నారు.

**సీసీకు నోటీసులు జారీ చేసిన డీఆర్డీఏ అధికారులు...** కొన్ని నెలల క్రితమే సీసీ డ్వాక్రా మహిళల సొమ్మును తన సొంత అవసరాలకు వాడుకుంటోందన్న విషయం బయటకు పొక్కింది. ఈ దోపిడీ పై ఏపిఎం, జిల్లా అధికారులు ఎలాంటి చర్యలు గైకొనకపోతే దాని వెనక మతలబు దాగి ఉందని తేట తెల్లమవుతోంది. ఆగ్రహంతో కడుపు మండి ఉన్న డ్వాక్రా సంఘాలు సీసీ వ్యవహార శైలిపై కలెక్టర్ కు సైతం ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ వ్యవహారం పై కలెక్టర్ వెంటనే స్పందిస్తారని ఆశిస్తున్నారు.

### బొమ్మూరు వద్ద

# హైవేలో ప్రమాదం

**పశువుల వ్యాన్ ఢీ కొన్న స్కూటీ, పిల్లలకు తీవ్ర గాయాలు**



**రాజమహేంద్రవరం మే 26 సూర్య న్యూస్:** బొమ్మూరు పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ రోడ్డు ప్రమాదం జరిగింది.ఈనాడు కార్యాలయం సమీపంలోని హైవే పక్కన ఆగి ఉన్న స్కూటీని ఓ పశువుల వ్యాన్ ఢీ కొట్టింది.ఈ ఘటనలో స్కూటీలో ఉన్న చిన్నారులకు తీవ్ర గాయాలు కావడంతో వారు ప్రాణాలతో తప్పించుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం, వ్యాన్ డ్రైవర్ నిద్రమత్తులో ఉండగా ఈ ఘటన చోటుచేసుకుంది. స్టీరింగ్ మీదే నిద్రపోతూ సుమారు 500 మీటర్ల దూరం వ్యాన్ నడిపినట్లు గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి బొమ్మూరు పోలీసులకు సమాచారం అందించారు.వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడ్డ పిల్లలను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

### ఉచిత వేసవిబడి విద్యార్థుల నడుమ ఘనంగా

# జన్మదిన వేడుకలు జరుపుకొన్న మెప్మా ఉద్యోగిణి

**హిందూపురం :** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణం త్యాగరాజ నగర్ లో గల మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాలలో 27 వ సం.రం ఉచిత వేసవి బడి విద్యార్థుల నడుమ సోమవారం మెప్మా ఉద్యోగిణి సాధిక ఘనంగా జన్మ దినం వేడుకలు జరుపుకొన్నారు. ఆమె తోపాటు 5 వ తరగతి వేసవి బడి విద్యార్థిని మోక్ష శ్రీ జన్మ దినం వేడుకలు జరుపుకొన్నారు.నిర్వాహకులు కె. సాయికళ కె.మాళప్ప దంపతుల ఆద్వర్యంలో ఆర్ టి సి కాలనీలో వున్న శ్రీ వేంకటేశ్వర మిల్క్ డైరీ యాజమాన్యం కె.అరుణ, సివి.నాగరాజు సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వేసవి బడి విద్యార్థుల నడుమ కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. విద్యార్థులు సాధికకు, మోక్ష శ్రీ కు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.

# మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అరెస్ట్

**కోర్టులో హాజరు పరిచిన పోలీసులు ...జూన్ 9 వరకు రిమాండ్ విధించిన వెంకటగిరి కోర్టు**

**నెల్లూరు బ్యూరో మే 26 సూర్య న్యూస్ :** రుస్తుం మైన్స్ లో అక్రమాలు అంటూ గత ప్రభుత్వంలో టిడిపి నేత సోమిరెడ్డి ఫిర్యాదు మేరకు మైనింగ్ శాఖ కు ఫిర్యాదు ఇవ్వడంతో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పై పలు సెక్షన్ లో కేసులు నమోదు అయిన సంగతి తెలిసిందే.. పొదలకూరు మండలం తాటిపర్తి రుస్తుం మైన్స్ లో అక్రమ మైనింగ్ జరిగిందని ఈ ఏడాది ఫిబ్రవరిలో మైనింగ్ శాఖ ఇన్చార్జి బాలాజీ నాయక్ ఫిర్యాదు మేరకు పొదలకూరు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే విషయం తెలుసుకున్న కాకాని గోవర్ధన్ రెడ్డి తనపై తప్పుడు కేసులు పెట్టారని ఇందులో భాగంగా పోలీసులు విచారణకు సహకరిస్తానంటూ అధికారుల తనపై తప్పుడు కేసు నమోదు చేశారని తెలుపుతూ తమకు ముందస్తు బెయిల్ కావాలని సుప్రీంకోర్టు మరియు హైకోర్టులను ఆశ్రయించారు. ఎస్సీ ఎస్టీ కేసు నమోదు కావడంతో హైకోర్టు మరియు సుప్రీంకోర్టు బెయిల్ పిటిషన్ తిరస్కరించింది... ఎప్పటికైనా కాకాని గోవర్ధన్ రెడ్డి అరెస్టు గాక తప్పదని పలువు నాయకులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్న తరుణంలో ఆదివారం సాయంత్రం కేరళలోని ఓ ఫామ్ హౌస్ లో కాకాని గోవర్ధన్ రెడ్డిని మదనపల్లి పోలీసులు అరెస్టు చేసి నెల్లూరు పోలీసులకు అందజేశారు. మాజీ మంత్రి గోవర్ధన్ రెడ్డికి సంబంధం లేకపోయినా పట్టుబట్టి టార్గెట్ చేసి ఏ 1 గా చేర్చారని మాజీ మంత్రి డాక్టర్ పి.అనిల్ కుమార్





యాదవ్ వైఎస్ఆర్సిపి నేతలు కార్యకర్తలు డైకాస్ రోడ్డులోని కాకాని గృహానికి తరలివచ్చి ప్రెస్ మీట్ నిర్వహించారు ... ఇది ఇలా ఉండగా మంగళవారం నెల్లూరు పోలీసులు మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ను వైద్య పరీక్షల నిమిత్తం వెంకటగిరి కోర్టు లో న్యాయమూర్తి ముందు హాజరు పరిచారు.. సుదీర్ఘ వాదనలు అనంతరం న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధిస్తూ కాకాని గోవర్ధన్ రెడ్డిని నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించేలా ఆదేశాలు జారీ చేశారు . మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పై 120(బి), 447, 427, 379, 290,506, 109అర్/ డబ్ల్యూ 34 ఐపిసి సెక్షన్ 3 పి డి పి ఏ సెక్షన్ 3 అండర్ ఫైవ్ ఆఫ్ ఈ ఎస్ యాక్ట్ అండ్ సెక్షన్ 21(1)21 (4) ఆఫ్ ఎం ఎం డి ఆర్ యాక్ట్ కింద పోలీసులు నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారు.వైఎస్ఆర్సిపిలో ముఖ్య నేత అయినటువంటి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అరెస్టుతో వైసీపీ శ్రేణుల్లో కొంత అసహనం వ్యక్తం అయినప్పటికీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం నుండి కేవలం వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలను అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని పలు ఆరోపణలు చేశారు అక్రమ కేసులకు భయపడేది లేదంటూ త్వరలో వీటికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని పలు నియోజకవర్గ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు చంద్రశేఖర్ రెడ్డి రామ్ కుమార్ రెడ్డి కిలిజేటి సంజీవయ్య తదితరులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

### చిప్పల లక్ష్మీదేవి వర్ధంతి సందర్భంగా

# అభాగ్యులకు అన్నదానం

**ధర్మవరం మే 26 సూర్య న్యూస్:** పేద ప్రజలకు భోజనం పంపిణీ చేయడం దైవ సేవగా భావిస్తున్నామని రజనీ ట్రస్ట్, రక్షాబంధన్ ట్రస్ట్ కన్నా వెంకటేష్ తెలిపారు.ఈ సందర్భంగా





పట్టణంలోని పలుచోట్ల 80 మంది పేద ప్రజలకు, అనాధలకు, ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు భోజనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 58 రోజులుగా ఈ అన్నదాన సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమానికి సేవాదాతగా చిప్పల లక్ష్మీదేవి 6, వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు చిప్పల చంద్రశేఖర్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. మానవసేవయే మాధవసేవ అన్న స్ఫూర్తితో తాము ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని వారు స్పష్టం చేశారు.ఇటువంటి సేవా కార్యక్రమాలకు ఎవరైనా ఆసక్తి గలవారు ఉంటే సెల్ నెంబర్ 9731135903 కు గాని 9391553146 కు గాని సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కేతాలోకేష్, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులతో మానిటరింగ్ కమిటీ సమావేశం

**రాజమహేంద్రవరం (సిటీ)మే26సూర్య న్యూస్:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందు 9వ అదనపు జిల్లా జడ్జి ఎమ్.మాధురి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జి కార్యదర్శి ఎస్.కె. జానీ బాషా , ప్యానల్ న్యాయవాదులు మరియు డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులతో మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.వివిధ కేసులలో ఉచిత న్యాయ సహాయం



అందించేందుకు నియమించబడిన న్యాయవాదులతో ఆయా కేసుల పురోగతి గురించి తెలుసుకున్నారు. ఈ కేసులను సత్వరం పరిష్కరించాలని, దీనికి సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు తెలియజేయా లన్నారు. క్రిమినల్ కేసులు కి సంబంధించి బెయిల్ కోసం వేసిన అర్జీల వివరాలు తెలుసుకున్నారు.

### కడపలో జరిగే మహానాడు...

# కార్యక్రమానికి తరలిరండి

**- టిడిపి మండల కన్వీనర్ తిప్పయ్య**

**హొళగుంద మే 26 సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీ ప్రతి ఏడాది ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు కార్యక్రమం ఈనెల 27 28 29 తేదీలలో ఎంతో బృహత్తరంగా కడప పట్టణంలో నిర్వహించబడుతోందని ఈ మహానాడు కార్యక్రమానికి మండలం నుండి కార్యకర్తలు నాయకులు టిడిపి అనుబంధ సంస్థ సభ్యులు తరలిరావాలని టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానాడు కార్యక్రమం తెలుగుదేశం పార్టీ ప్రారంభమైనప్పటి నుండి ఓ సాంప్రదాయంగా నడుచుకుంటూ వస్తోందని అన్నారు. మహానాడు



కార్యక్రమంలో రాష్ట్రంలోని ముఖ్య నాయకులు నేతలు మరియు రాష్ట్రమంతటా ఉన్న టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొంటారని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రమంతటా ఉన్న పలు సమస్యలను ఇక్కడ తీర్మానం చేయబడుతోందని, అలాగే పార్టీలో ఉన్న కొన్ని సమస్యలు సైతం పరిష్కరించబడతాయని వారన్నారు. ఈ మహానాడు కార్యక్రమానికి మండలం మొత్తం మీద ఐదు బస్సులను ఏర్పాటు చేయటం జరిగిందని, అలాగే మరికొంతమంది నాయకులు వారి వారి వాహనాల ద్వారా కడపకు బయలుదేరుతున్నారని అన్నారు. కావున కడపలో జరిగే మహానాడు కార్యక్రమానికి ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పార్టీ నాయకులకు కార్యకర్తలకు అనుబంధ సంస్థ సభ్యులకు పిలుపునిచ్చారు.

# రక్తదాతలు-ప్రాణదాతలే.. !

**జగ్గయ్యపేట మే 26 సూర్య న్యూస్** పుట్టినరోజు అనగానే చాలా మంది ఆనందోత్సాహాల్లో మునిగిపోయే రోజు.కానీ జగ్గయ్యపేటకు చెందిన గోనుగుంట్ల ధనుంజయ మాత్రం సోమవారం తన బర్త్ డే ను సార్థకంగా మార్చుకున్నారు.26వ సారి బీ పాజిటివ్ రక్తదానం చేస్తూ ఓ మహిళ ప్రాణాలను కాపాడేందుకు తన సేవను అంకితం చేశారు. కోదాడ బ్లడ్ బ్యాంక్‌లో జగ్గయ్యపేటకు చెందిన ఓ మహిళకు అత్యవసరంగా రక్తం అవసరమైందన్న సమాచారం అందిన వెంటనే, ధనుంజయ ముందుకొచ్చి రక్తదానం




చేశారు.ఇప్పటికే పదేళ్లుగా 'అన్న పూర్ణ సేవా సమితి' ద్వారా అనేక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ధనుంజయ, తన పుట్టినరోజున ప్రాణదాతగా మారడం మానవత్వానికి గొప్ప ఉదాహరణగా నిలిచింది.అంతేకాక, మరో ఉదాత్త సేవను కూడా కోదాడ బ్లడ్ బ్యాంక్ తెలియజేసింది.కీసర అయ్యప్పశర్మ,జగ్గయ్యపేటకు చెందిన నాగమణి అనే మహిళకు ఆపరేషన్ కోసం అత్యవసరంగా రక్తం కావాల్సి ఉండగా, 10వ సారి ఏ పాజిటివ్ రక్తదానం చేసి మరోమారు మానవతా విలువలను చాటుకున్నారు.

# ఎండియు వ్యవస్థను కొనసాగించాలి

**ప్రజా పంపిణీ వ్యవస్థను ఎండియు వాహనాల ద్వారానే పంపిణీ చేయాలి: సిఐటియు**

**దేవనకొండ మే 26సూర్య న్యూస్:** ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి ప్రజలకు 9 రకాల నిత్యవసర సరుకుల ను మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్ (%వీణఖ%)ద్వారానే ప్రజలకు పంపిణీ చేయాలని సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు పాండురంగడు, అశోక్, డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు నాగేంద్ర లు డిమాండ్ చేశారు... ఈ సందర్భంగా సోమవారం నాడు విలేకరులతో వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హాయంలో వాహనాలను బ్యాంకుల నుండి ప్రతినెల ఈఎంఐ



చెల్లిస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రజల ఇంటి దగ్గరికి తీసుకువెళ్తూ ప్రభుత్వం ఏ సరుకులు ఇచ్చిన ప్రజలకు అందించడంలో ఎండియు ఆపరేటర్ల సేవలు మెరుగైనవని అటువంటి ఎండియూ ఆపరేటర్లను అర్ధాంతరంగా జూన్ 1 నుండి తొలగిస్తున్నామని చెప్పడం చాలా దురదృష్టకరమని రాష్ట్రంలో ఎండియూ ఆపరేటర్లు 9260 మంది ఉన్నారని వీరికి అసిస్టెంట్లుగా 9260 మంది కార్మికులు ఉన్నారని కూటమి ప్రభుత్వం క్యాబినెట్లో తీసుకున్న నిర్ణయం వలన దాదాపు 20 వేల మంది కుటుంబాలు రోడ్డున పడ్డాయని వీరి మీద ఆధారపడిన వేల కుటుంబీకులు చాలా ఇబ్బందులు పడుతారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి ఎవరిని తొలగించాలి ఏ వ్యవస్థను నాశనం చేయాలని ఆలోచన చేస్తుంది తప్ప గత ప్రభుత్వ ఆయాయంలో జరిగిన తప్పులను సవరణ చేసి మరింత పటిష్టంగా చేసే ఆలోచన చేయడం లేదని ఇప్పటికే మూడు లక్షల మంది వాలంటీర్లను మద్యం దుకాణాల్లో పనిచేసే 30 వేల మంది కి పైగా ఉద్యోగులను ఇంటికి సాగనంపిందని అన్నారు అధికారంలోకి రాకముందు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలను విడిపించే విధానాలను కొనసాగిస్తుందని అన్నారు గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు తప్పులుంటే సవరణ చేయాలి లేదా తప్పు చేసి ఉంటే ఏ విధంగా సవరించాలి ప్రజలకు ఏ విధంగా మేలు చేయాలని ఆలోచన చేయాలి తప్ప గత ప్రభుత్వం తప్పు చేసింది అందుకే తొలగిస్తున్నామని చెప్పడం కార్మికులను ప్రజలను మోసం పుచ్చడమేనని సీఎం చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పౌరసర అపరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఎండియు వాహనాలను ఏ విధంగా ఉపయోగించుకోవాలో ఆలోచన చేయకుండా ఇంటికి సాగనంపడం కూటమి ప్రభుత్వ నిరంకుశ విధానానికి నిదర్శనమని కార్మికుల రోడ్డున పడేసే కూటమి ప్రభుత్వ విధానాలనుసిఐటియుగాతీవ్రంగావ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు ,రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని ఎండియువాహనాలనుకొనసాగించాలని,కార్మికులను వారి కుటుంబాలని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## గూగూడు బ్రహ్మోత్సవాలు విజయవంతంగా

# నిర్వహించాలి

: ఎంపి అంబికా,ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

**నార్పల మే 26 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని గూగూడు గ్రామంలో నిర్వహించే గూగూడు శ్రీకుళాయిస్వామి బ్రహ్మోత్సవాలలో భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించాలని



అనంతపురం ఏంపీ అంబికా లక్ష్మీనారాయణ,శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు.నార్పల మండలం గూగుడు గ్రామంలో సోమవారం బ్రహ్మోత్సవాలపై ప్రజా ప్రతినిధులు,అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. శ్రీకుళాయిస్వామి,





శ్రీఆంజనేయ స్వామి దేవస్థానంలో వారు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి ఏటా జరిగే స్వామి బ్రహ్మోత్సవాలలో భక్తులకు మౌళిక సదుపాయాలు కల్పించుటలో విఫలమయ్యారని ఈసారి జరిగే బ్రహ్మోత్సవాలు అలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు.తగిన ఏర్పాట్లు చేయుటకు ప్రత్యేక నిధులు ఏర్పాటు చేస్తామన్నారు.భక్తులకు మినరల్ వాటర్ ప్లాంటు మంజూరు అయ్యాయని, గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ, సీసీరోడ్లు, లైటింగ్, ట్రాన్స్ ఫార్మర్స్, హైమాక్స్ లైట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు గ్రామంలో ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకోవాలన్నారు. భక్తులకు స్నానాలు గదులు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలూ కల్పించాలన్నారు. ఉత్సవాలకు జనరేటర్ గుడికి ఏర్పాటు చేస్తామన్నారు. భక్తులకు అన్నదానాలు ఏర్పాటు చేయాలని, అన్ని ఏర్పాట్లతో భారీ ఎత్తున నిర్వహించాలని ఎంపీ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ గూగూడు గ్రామాన్ని ఎంపీ దత్తత తీసుకున్నారని రాష్ట్రంలో ఎక్కడ జరగని విధంగా ఈసారి ఉత్సవాలు జరగుతాయన్నారు. గతంలో సమయం లేక సక్రమంగా ఏర్పాట్లు చేయలేదని ఇపుడు నెల ముందు పండుగ పనులు ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. ఉత్సవాలకు సంబందించి అధికారులు సమస్యలు తెలిపారు. అన్నింటిపై తాము చర్యలు తీసుకుంటామన్నారు. ఎల్ఈడీ బోర్డులు ఏర్పాటు చేసి దైవ దర్శనం చేయిస్తామన్నారు.గతంలో ఎండోమెట్ ,పంచాయితీ శాఖల అధికారులకు సమన్వయం లేక ఖర్చు చేసిన బిల్లులు రాలేదన్నారు. ఈసారి సమన్వయంతో చేయాలన్నారు.అదనపు నిధులపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. గ్రామంలో వీధి దీపాలు, వీదుల పరిశుభ్రత, శాశ్వత పరిష్కారం చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. దర్శనానికి మెరుగైన సదుపాయాలు కల్పించే భాధ్యత అధికారులదేనని అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రతినెలా 3వ శనివారం స్వచ్ఛ భారత్ పనులు చేయాల్సి ఉందని అధికారులు చేయడంలేదన్నారు. తుతూ మంత్రంగా కాకుండా చిత్త శుద్ధితో పని చేయాలన్నారు. డస్ట్ బీన్స్ పెట్టీ, అవసరమైన చోట్ల కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఉత్సవాల్లో కరెంట్ 24 గంటలు ఉండాలన్నారు. విద్యుత్ శాఖలో అదనపు సిబ్బంది పెట్టీ పని చేయాలన్నారు. భక్తులు స్నానాలు చేసుకునే కోనేరు పర్మనెంట్ గా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఉత్సవాలు జరిగే రోజుల్లో లిక్కర్ షాప్ మార్చాలన్నారు. ఉత్సవాల్లో మద్యం అమ్మకుండా చూడాలన్నారు. వాటర్ ట్యాప్ లు బాత్ రూం సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. నెల ఉందని నిర్లక్ష్యం కాకుండా ఈరోజు నుండే పనులు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ద్విసభ్యకమిటి సభ్యులు టిడిపి రాష్ట్ర నాయకులు అలం నరసానాయుడు మాట్లాడుతూ గ్రామంలో సీసీ రోడ్లు వెయించాలన్నారు. అధికారులకు పనులు చెబుతారు వాటికి బిల్లులు ఇవలేదన్న సమస్య గతంలో వచ్చిందని ఈసారి అలా కాకుండా చేస్తామన్నారు. ఎంపి దత్తత తీసుకున్న గ్రామం అందువల్ల ఎలాంటి ఇబ్బందులు రాకుండా చుస్తామన్నారు. వాటర్ ప్లాంట్ రెండు, బస్టాండు ఏర్పాటు చేయాలన్నారు. చెట్లు నాటాలని, గ్రామంలో రోడ్డు విస్తరణ, కావాలన్నారు. పార్కింగ్ ప్లేస్, స్మశాన వాటిక కంచే వంటి పనులు చేయాల్సి ఉందన్నారు.ఈసందర్భంగా అలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ గుగూడు గ్రామంలో అభివృద్ధి జరగాలని ఇతర రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించి ఆదర్శంగా నిలపాలన్నారు.అవసరమైతే గ్రామంలో తమ సొంత స్థలాలు కూడా దానం చేయుటకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

## రాజమండ్రి గమన్ బ్రిడ్జిపై ఘోర రోడ్డు ప్రమాదం

# నలుగురు మృతి

**తూర్పుగోదావరి/రాజనగరం మే 26సూర్య న్యూస్:** రాజనగరం మండలంలోని రాజమండ్రి గమన్ బ్రిడ్జిపై సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు





దుర్మరణం చెందారు. కేశవ్ హాస్పిటల్ సమీపంలో కారును ఓ లారీ వెనుక నుంచి వేగంగా "ఢీ" కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సంఘటన స్థలంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరిని తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది.ప్రమాద సమాచారంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## కుటుంబ సభ్యుల పర్యాటకం మాటున...

# 163 కేజీల గంజాయి స్మగ్లింగ్ పట్టివేత

**జగ్గంపేట మే 26 సూర్య న్యూస్:** మండలం లో కృష్ణవరం టోల్ ప్లాజా వద్ద అనుమానాస్పద వాహనాలను పోలీసులు తనిఖీ చేయగా రెండు వాహనాలలో కుటుంబ సభ్యులు పర్యాటకం కు వెళు తున్నట్టుగా నటించిన గంజాయి తరలించే బ్యాచ్ పోలీసుల కంటపడింది. ఈ సందర్భంగా జగ్గంపేట సర్కిల్ ఆఫీస్ లో పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు, జగ్గంపేట సిఐ వై ఆర్ కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం డిఎస్పి మాట్లాడుతూ విశాఖ జిల్లా, గోపాలపురం గ్రామంలోని ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు, స్నేహితులతో కలిసి గంజాయి రవాణాకు పుష్ప తరహాలో తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డార న్నారు. దండగలు గంజాయి బొలెరో, బ్రిజా కార్ టాప్ లోపల అమర్చి రవాణా చేస్తుండగా పోలీసుల కంటబడ్డారన్నారు. పర్యాటక మాటున అనుమానం రాకుండా కుటుంబ సభ్యులతో వెళుతున్నట్లుగా నటించి గంజాయినీ స్మగ్లింగ్ చేస్తున్నానీ,అనుమానం వచ్చిన పోలీసులు కార్ చెక్



చేస్తుండగా బొలెరో కార్ టాప్ లో 163 కేజీల గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయన్నారు.వీటి విలువ సుమారు ఎనిమిది లక్షల పదహారువేల రూపాయలుగా ఉంటుందని తెలిపారు.ఒకే కుటుంబం కు చెందిన నలుగురు వ్యక్తులు, బయట వారు ఇద్దరు వ్యక్తులు కలిసి ఒక ముఠాగా ఏర్పడి గంజాయిను తరలిస్తున్నారని తెలిపారు.ఇద్దరి మహిళలు, నలుగురు పురుషులు కలిసి ఒక ముటాగా ఏర్పడి గంజాయి తరలిస్తుండగా పోలీసులకు పట్టు పడ్డారని అన్నారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎస్సై టీ రఘునాధరావు, కిర్లంపూడి ఎస్సై సతీష్ కుమార్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కడపలో తొలిసారిగా జరిగే...

# టీడీపీ రాష్ట్ర మహానాడుకు పెద్ద ఎత్తున తరలి రండి

**పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నియోజవర్గ కార్యకర్తలకు పిలుపు**

**కడప మహానాడుకు క్షేమంగా రండి.... తిరిగి ఇంటికి క్షేమంగా చేరుకోండి**

**కార్యకర్తలకు సూచించిన ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

**పుట్టపర్తి :** కడపలో తొలిసారిగా ఈనెల 27, 28, 29 న జరిగే టిడిపి రాష్ట్ర మహానాడు పండుగకు టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు నియోజవర్గ టీడీపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈనెల 29న రాష్ట్ర మహానాడు పండుగకు లక్షలాదిమంది కార్యకర్తలు పుట్టపర్తి నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున తరలిరావాలని అందుకు అవసరమయ్యే వాహనాల ఏర్పాట్లను నియోజక వర్గంలోని ఆయా మండల నాయకులు కార్యకర్తలతో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా చర్చించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహానాడు పండుగను ఘనంగా జరుపుకుంటు న్నామని తెలిపారు ఈసారి తొలిసారిగా రాయలసీమలోని కడపలో కనీవినీ ఎరుగని రీతిలో ఈనెల 27, 28 ,29 తేదీల్లో రాష్ట్ర టీడీపీ మహానాడు పండుగను అత్యంత ఘనంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు. చివర రోజైనా 29న మహానాడులో కార్యకర్తలతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశామని ఆ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పుట్టపర్తి నియోజ కవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. నియోజకవర్గంలోని పుట్టపర్తి కొత్తచెరువు బుక్కపట్నం నల్లమాడ ఓడి చెరువు అమడ గూరు , పుట్టపర్తి





మున్సిపాలిటీ పరిధిలోని నాయకులు కార్యకర్తలు రాష్ట్ర మహానాడు కు హాజరయ్యేందుకు ప్రత్యేకంగా వాహనాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాలకు వేర్వేరుగా బస్సులు ఏర్పాటు చేసి వారికి ఆహారం, నీరు, తోపాటు మహానాడు వద్ద బస చేయడానికి వసతి సౌకర్యాలు కూడా కల్పించినట్లు మాజీ మంత్రి తెలిపారు. రాష్ట్ర మహానాడుకు నియోజకవర్గం నుంచి హాజరయ్యే కార్యకర్తలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందరినీ సమన్వయం చేసుకొనే విధంగా ఆయా మండల పార్టీ కన్వీనర్లు ,సీనియర్ నాయకులతో పాటు మండలాల వారిగా పుట్టపర్తిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి కోఆర్డినేటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. నియోజకవర్గం నుంచి కడప మహానాడుకు హాజరయ్యే టిడిపి కార్యకర్తలు వారికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో ఎంతో సురక్షితంగా రాష్ట్ర మహానాడు పండుగకు హాజరై తిరిగి ఇంటికి ఎంతో క్షేమంగా చేరాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు కార్యకర్తలకు సూచించారు. అనంతరం సోమవారం సాయంత్రం 4 గంటలకు అనంతపురం నుంచి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు పుట్టపర్తి నియోజకవర్గానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు కడప లో నిర్వహించే రాష్ట్ర మహానాడుకు తరలి వెళ్లారు.

## యోగాంధ్ర కార్యక్రమాన్ని

# విజయవంతం చేయాలి

**పుట్టపర్తి ఆర్ డి ఓ పి.సువర్ణ**

**పుట్టపర్తి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మే 21,2025 నుండి జూన్ 21, 2025 వరకు చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 28న బుధవారం పుట్టపర్తి పట్టణమునందు జరుగు పర్యాటక శాఖ యోగాదినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పుట్టపర్తి ఆర్ డి ఓ పి.సువర్ణ పిలుపునిచ్చారు. సోమ వారం మధ్యాహ్నం పుట్టపర్తి ఆర్ డి ఓ కార్యాలయంలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో కార్యక్రమం నిర్వహణపై సమన్వయసమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ బుధవారం ఉదయం 6 గంటల నుండి ఉదయం 8 గంటల వరకు పుట్టపర్తి లోని విద్యాగిరి రోడ్డు పై పర్యాటక శాఖ యోగా దినోత్సవ కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు,ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, మహిళా శిశు సంక్షేమం, వైద్య ఆరోగ్య ఉద్యోగ సిబ్బంది,స్వచ్ఛంద సేవా సంస్థలు, విద్యార్థులు తదితరులతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగాపాల్గొనివిజయవంతం చేయాలని కోరారుఈ సందర్భంగా పర్యాటక యోగా దినోత్సవంసందర్భంగాచేపట్టవలసిన పనులపై డి ఆర్ డి ఏ, మెప్మా, క్రీడ అభివృద్ధి సంస్థ,మున్సిపల్, పోలీసు, వైద్య ఆరోగ్యశాఖ, ఎస్సీ బీసీ సంక్షేమశాఖలు, బ్యాంకర్స్, డ్వామా బ్యాంకర్లు, అధికారులతో ఆర్ డి ఓ సమీక్షించారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ యోగా సాధన వల్ల చక్కటి ఆరోగ్యంతో పాటు మనశ్శాంతి లభిస్తుందని, మానసిక ఒత్తిళ్ల సమస్యలు తగ్గే అవకాశం ఉంటుందని, శరీర ఉల్లాసం ఉత్సాహానికి యోగ ఎంతగానో దోహద పడుతుందని తెలిపారు. ఈ విషయాలను ప్రతి ఒక్కరూ గమనించి యోగా కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. యోగానంద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అలాగే యోగాంధ్ర క్యూఆర్ కోడ్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్లు తీసుకొచ్చినని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, అలాగే యోగా పై అవగాహన పెంపొందించుకొని కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆర్డిఓ పేర్కొన్నారు. విద్యా గిరి రోడ్డుపై బుధవారం ఉదయం వేదిక ఆసనాల ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపు, డ్రోన్ ఏర్పాటు, పార్కింగ్, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై ముందస్తు ప్రణాళిక చర్యలు చేపట్టే విధంగా అధికారులకు సూచించారు. సంబంధిత శాఖ అధికారులు సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు కృషి చేయాలి అన్నారు.ఈ సమావేశంలో పుట్టపర్తి డి.ఎస్.పి విజయకుమార్, డిఆర్ డి ఏ పిడి మరియు ప్రోగ్రాం కన్వీనర్ నరసయ్య, జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ అధికారి ఉదయభాస్కర్, డ్వామా పిడి విజయానంద్, డి ఎం హెచ్ వో డా.ఫిరోజ్ బేగం, డిడి సాంఘిక సంక్షేమ శాఖ శివరంగ ప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ అధికారి నిర్మలా జ్యోతి, మున్సిపల్ కమిషనర్ క్రాంతి, డి ఎల్ డి వో సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సత్యకుమార్ యాదవ్ మార్గదర్శనంలో ధర్మవరంకు హెర్బల్ హబ్

**పట్టణానికి ప్రత్యేక హెర్బల్ పార్క్ - మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు**

**ధర్మవరం మే 26 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, సహకారంతో ధర్మవరం పట్టణంలో నూతనంగా ఒక ప్రత్యేక హెర్బల్ పార్క్ (ఔషధ మొక్కల ఉద్యానవనం) ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, వెల్లడించారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఆదేశాల మేరకు, ఈ ప్రాజెక్టు స్థలాన్ని గుర్తించేందుకు ఏపీ మెడికల్ అండ్ ఆరోమాటిక్ ప్లాంట్స్ బోర్డ్ సీఈఓ చంద్రశేఖర్, ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీమతి అమరేశ్వరి, ఎమ్మార్వో నటరాజ్, డిప్యూటీ తహసిల్దార్ సురేష, తో కలిసి మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంచార్జ్ హరీష్ బాబు, రాంనగర్, ఎంజీ నగర్ ప్రాంతాల్లో స్థల పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు, మాట్లాడుతూ, ఇది మా నాయకుడు మరియు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ గారి దూరదృష్టి ఫలితం. ఈ హెర్బల్ పార్క్‌లో 58 రకాల ఔషధ గుణాలు కలిగిన మొక్కలు నాటేలా ప్రణాళిక రూపొందించబడింది. ప్రజలకు ఆరోగ్యసాధన, ప్రకృతితో సమీపత ఉండే అవకాశాన్ని కల్పించడంతో పాటు, ఆయుర్వేద వైద్యానికి






అవసరమయ్యే మూలికల పెంపకానికి ఇది కేంద్ర బిందువుగా కేంద్ర బిందువుగా నిలవనున్నదని పేర్కొన్నారు. ధర్మవరం ప్రజల ఆరోగ్య అభివృద్ధికి, ప్రకృతి సంపదను పరిరక్షించేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది అని హరీష్ బాబు తెలిపారు. అలాగే స్థల పరిశీలన ముందుగా ఏపీ మెడికల్ అండ్ ఆరోమాటిక్ ప్లాంట్స్ బోర్డ్ సీఈఓ చంద్రశేఖర్, ధర్మవరం పట్టణంలో ఇటీవల ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, చేతుల మీదుగా ప్రారంభమైన బటర్ఫ్లై పార్క్ ను సందర్శించి మెచ్చుకున్నారు. ఆ పార్క్ వద్ద ఆగి ఫోటో దిగుతూ, ఇది కూడా ధర్మవరం నగరంలో జరుగుతున్న ఆరోగ్యపరమైన ప్రకృతి ప్రాజెక్టులలో ఒక ముఖ్యమైన అడుగు అని అభిప్రాయపడ్డారు.